


PRAJA PRASHNA
# ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267
తెలుగు దినపత్రిక
సంపుటి : 05 సంచిక : 127 పేజీలు : 8




బుధవారం15-10-2025 వెల : 5/-
హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కదలనున్న డొంక



**-ఫోన్ ట్యాపింగ్ కేసులో సుప్రీం కీలక ఆదేశాలు**

**-ప్రభాకర్ రావు ఐ క్లౌడ్ పాస్‌వర్డ్ చెప్పాలని ఆదేశం**

**-నవంబర్ 18కి తదుపరి విచారణ వాయిదా**

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తీవ్ర రాజకీయ దుమారం రేపిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా ఈ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడు అయిన ప్రభాకర్ రావు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అధికారులు అడిగిన సమాచారం ఇవ్వాల్సిందేనని సుప్రీం కోర్టు మంగళవారం (అక్టోబర్ 14న) ఆదేశించింది. ఈ మేరకు ప్రభాకర్ రావు తన యాపిల్ ఐ క్లౌడ్ పాస్ వర్డ్ రీసెట్ చేయాలని, ఆ సమాచారాన్ని దర్యాప్తు అధికారులకు

మిగతా 2లో

## పల్లె పండగ 2.0తో గ్రామాల రూపురేఖలు మార్చేయాలి



**-డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ గ్రామాల ముఖచిత్రాన్ని సంపూర్ణంగా మార్చివేసే లక్ష్యంతో 'పల్లె పండగ 2.0' కార్యక్రమానికి పటిష్ఠమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. తొలి దశలో సాధించిన విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని, రెండో దశ కార్యక్రమాలు అంతకుమించి విజయవంతమయ్యేలా చూడాలని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతో పవన్ కల్యాణ్ ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పల్లె పండగ మొదటి దశ స్ఫూర్తిని కొనసాగిస్తూ, రెండో దశ ప్రణాళికలు రాష్ట్రంలోని పల్లెసీమల రూపురేఖలను సమూలంగా మార్చే విధంగా ఉండాలి" అని దిశానిర్దేశం చేశారు. గ్రామీణ ప్రాంతాల సమగ్రాభివృద్ధే

మిగతా 2లో

## బీసీ రిజర్వేషన్లపై

# స్పెషల్ లీవ్ పిటిషన్

### సుప్రీంను ఆశ్రయించిన తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు అంశం మళ్లీ సుప్రీంకోర్టుకు చేరింది. రిజర్వేషన్లు పెంచుతూ తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 9పై రాష్ట్ర హైకోర్టు ఈ నెల 9న మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడం తెలిసిందే. హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ, తెలంగాణ ప్రభుత్వం సోమవారం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ మేరకు స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేసింది.

**రాజ్యాంగంలో అలా ఎక్కడా ప్రస్తావన లేదు..**


తెలంగాణ ప్రభుత్వం పిటిషన్‌లో పేర్కొన్న ప్రకారం, రిజర్వేషన్లను 50 శాతం పరిమితికి లోబడి ఉండాలని రాజ్యాంగంలో ఎలాంటి నిబంధనలు లేవని స్పష్టం చేసింది. 50 శాతం పరిమితి అనేది కేవలం సుప్రీంకోర్టు మార్గదర్శకంగా మాత్రమే పేర్కొన్న విషయాన్ని స్పష్టం చేసింది. అయితే కొన్ని ప్రత్యేక సందర్భాల్లో రిజర్వేషన్లు అంతకుమించి ఇవ్వొచ్చని సుప్రీంకోర్టు 'ఇందిరా సాహ్ని వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా', 'జనహిత్ అభియాన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా' కేసుల్లో స్పష్టంగా పేర్కొన్న విషయాన్ని తెలంగాణ ప్రభుత్వం తమ పిటిషన్లో పేర్కొంది.

**ట్రిపుల్ టెస్ట్ ప్రక్రియను పాటించామన్న తెలంగాణ ప్రభుత్వం..**

తెలంగాణ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల అమలు కోసం అవసరమైన ట్రిపుల్ టెస్ట్ ప్రక్రియను కూడా పాటించినట్లు తెలిపింది. గతంలో మహారాష్ట్రలో జరిగిన వికాస్ కిషన్‌రావ్ గవ్లీ కేసులో సుప్రీంకోర్టు ఈ విధానాన్ని స్పష్టంగా వివరించిందని పిటిషన్‌లో ప్రస్తావించారు. బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించే ముందు తెలంగాణ ప్రభుత్వం సమగ్ర, శాస్త్రీయ అధ్యయనం జరిపిందని తెలిపింది. 2024%-%25లో నిర్వహించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కుల ఆధారిత సర్వే ప్రకారం రాష్ట్రంలో 56.33 శాతం బీసీ జనాభా ఉంది. దాని ఆధారంగా రిజర్వేషన్లను 42% గా నిర్ణయించినట్లు వివరించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 342-ఎ(3) కింద రాష్ట్రాలకు ఉన్న అధికారాల ప్రకారం కసరత్తు చేసి నిర్ణయం తీసుకున్నాం. ఇలాంటి అధ్యయనాన్ని సుప్రీంకోర్టు 'రాహుల్ రమేశ్ వాఘ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ మహారాష్ట్ర' కేసులో సమర్థించిందని తెలంగాణ ప్రభుత్వం వెల్లడించింది. సమగ్ర సర్వే ఆధారంగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి వెంకటేశ్వరరావు నేతృత్వంలో ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేసి సర్వే డేటాను విశ్లేషించామని తెలిపింది. ఆ కమిషన్ చేసిన సిఫార్సుల తరువాతే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ల కల్పనకు ఆమోదం తెలిపినట్లు సుప్రీంకోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. తెలంగాణ బీసీ రిజర్వేషన్ల బిల్లు - 2025ను మార్చి 17, 18 తేదీల్లో శాసనసభ, శాసనమండలిలో ఏకగ్రీవంగా ఆమోదించిన తరువాతే తెలంగాణ గవర్నర్ ఆమోదానికి పంపినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

**హైకోర్టు తీర్పుపై సుప్రీం ఏమంటుందో..**

రిజర్వేషన్లు 50 శాతాం పరిమితి అనేది రాజ్యాంగ ప్రకారం కాదని, కేవలం సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం అని తెలిపింది. పరిస్థితుల ఆధారంగా రిజర్వేషన్ల పరిమితి పెంపునకు అవకాశం ఉంది. కొన్ని సందర్భాల్లో సడలింపు ఇవ్వాలి. కనుక దీన్ని ప్రత్యేక కేసుగా భావించాలని, జనహిత్ అభియాన్ కేసు తీర్పులో ఈ అంశాన్ని పేర్కొన్నారు. అది దృష్టిలో ఉంచుకుని జీవో9 జారీ చేసినట్లు సుప్రీంకోర్టుకు తెలంగాణ సర్కార్ తెలిపింది. కనుక హైకోర్టు స్టే ఎత్తివేసి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించుకునేలా అనుమతి ఇవ్వాలని పిటిషన్లో కోరింది.




## ఢిల్లీకి వింటర్ ముప్పు

### దేశ రాజధానిలో మొదలైన ఆంక్షలు

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) శీతాకాలం వస్తుందంటే ఢిల్లీవాసులు భయపడిపోయే పరిస్థితి. వాయుకాలుష్యం అత్యంత ప్రమాదకర స్థాయికి చేరుకుని, గాలి విషంగా మారిపోతుంది. కాలుష్య నియంత్రణకు ఎన్ని చర్యలు తీసుకున్నా తీవ్రత మాత్రం తగ్గదు. త్వరలోనే శీతాకాలం మొదలు కానుండగా ఢిల్లీలో ఆంక్షలు అమల్లోకి వచ్చాయి. కాలుష్య నియంత్రణ కమిటీ ఎయిర్‌క్వాలిటీ మేనేజ్‌మెంట్ జీఆర్ఏపీ 1 ఆంక్షలను మంగళవారం ప్రకటించింది. ప్రస్తుతం ఢిల్లీలో గాలి నాణ్యత సూచీ 211గా నమోదుకావడంతో ఆంక్షలను అమలు చేయాలని నిర్ణయించారు. జీఆర్ఏపీ సబ్-కమిటీ సమీక్ష సమావేశంలో కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు నుంచి వచ్చిన రియల్-టైమ్ డేటా, భారత వాతావరణ విభాగం, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెటీరియాలజీ (ఐఐటీఎం) అంచనాలను విశ్లేషించారు. 'వాయు నాణ్యత సూచీ (ఏ క్యూఐ) ప్రస్తుతం 'అత్యంత దారుణమై' స్థాయికి చేరింది. వాతావరణం స్థిరంగా ఉండటంతో రాబోయే రోజుల్లో ఈ స్థాయి కొనసాగుతుందని అంచనాలు సూచిస్తున్నాయి' అని కమిటీ తన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ సీజన్‌లో ఆంక్షలు అధికారికంగా మొదలవడం ఇదే మొదటి సారి. జీఆర్ఏపీ స్టేజ్-1లో (వాయు నాణ్యత సూచీ 201-300 మధ్య) ఢిల్లీ, దాని పరిసర ప్రాంతాల్లోని ఉత్తర్ ప్రదేశ్, హర్యానా, రాజస్థాన్, పంజాబ్ జిల్లాల్లో అధికార యంత్రాంగం, కాలుష్య నియంత్రణ బోర్డులు, మున్సిపాల్టీలు

మిగతా 2లో




## ఏపీ-తెలంగాణ మధ్య మళ్లీ పంచాయతీ

**పోలవరం- బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్రానికి రేవంత్ సర్కార్ లేఖ**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య మరోసారి నీళ్ల పంచాయితీ తెరపైకి వచ్చింది. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రతిపాదించిన పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై ముందు నుంచీ తెలంగాణ ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం తెలుపుతోంది. ఈ ప్రాజెక్టును కట్టకుండా ఏపీ ప్రభుత్వాన్ని

మిగతా 2లో

## విశాఖలో గూగుల్ డేటా సెంటర్



**- ప్రధాని మోదీ, లోకేశ్‌లకు సీఎం చంద్రబాబు ధన్యవాదాలు**

**-రానున్న ఐదేళ్లలో 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడి పెట్టనున్న గూగుల్**

**-ప్రతి కుటుంబానికి ఏఐని చేరువ చేయడమే లక్ష్యమన్న ముఖ్యమంత్రి**

**-మోదీ, చంద్రబాబు లాంటి దార్శనిక నేతల వల్లే ప్రాజెక్టు సాకారమైందన్న నిర్మలా**

2లో



## తెలంగాణ జిల్లాల్లో కవిత యాత్ర

**-కేసీఆర్ కాకుండా జయశంకర్ ఫోటోతో పోస్టర్లు**

## జూబ్లీహిల్స్ ఓటర్ లిస్టులో 20,000 ఫేక్ ఓట్లు

**-కాంగ్రెస్ ఓట్ చోరీ చేసిందని కేటీఆర్ ఆరోపణలు**



2లో

## బీఆర్ఎస్, కాంగ్రెస్ లలో ఎవరిని గెలిపిస్తారు.?

**-కిషన్ రెడ్డి లక్ష్యంగా రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు**



2లో

## బీహార్ లో బీజేపీ తొలి జాబితా విడుదల

**-డీసీఎంల సీట్లు ఖరారు**



# ఢిల్లీకి వింటర్ ముప్పు

అమలకు చర్యలు చేపట్టాల్సి ఉంటుంది.నిర్మాణ ప్రాంతాల్లో దుమ్ము నియంత్రణ: నిర్మాణ కార్యకలాపాలపై కఠినమైన నిషేధంబీ దుమ్ము, ధూళి ఎగరకుండా తప్పనిసరిగా నీళ్లను చల్లడం.పారిశ్రామిక, వాహన వ్యర్థాల నియంత్రణ: కాలుష్య కారక పరిశ్రమల తనిఖీలను పెంచడం, ప్రజా రవాణా కోసం సీఎన్జీ వాహనాలను మెరుగుపరచడం.వ్యర్థాల నిర్వహణ: చెత్తను తగులబెట్టే కార్యకలాపాలన్నింటినీ వెంటనే నిలిపివేయడం, బయో-మెడికల్ వ్యర్థాల నిర్వహణ నిబంధనలు కఠినంగా అమలు చేయడం.రహదారులు, విద్యుత్ రంగం: కార్బన ఉద్గారాలను వెలువరించే భారీ వాహనాల తనిఖీలు, ఢిల్లీకి 10 కిలోమీటర్ల లోపల ఉన్న విద్యుత్ ప్లాంట్లు 100 శాతం పైప్‌లైన్ ద్వారా సహజ వాయువుకు మారడం.గాలి నాణ్యత సూచీ అత్యంత ప్రమాదకర స్థాయికి చేరకుండా నిరోధించేలా చర్యలను తీవ్రతరం చేయాలని, కఠినమైన నిఘా నిర్వహించాలని అన్ని ఏజెన్సీలను ఆదేశించింది. ప్రజా రవాణాను ఉపయోగించడం, కాలుష్యం తీవ్రంగా ఉన్న సమయాల్లో బహిరంగ ప్రదేశాల్లో పనులు నిలిపివేయడం, హెల్ప్‌లైన్ (1800-180-1708) ద్వారా ఉల్లంఘనలను నివేదించడం సహా జీఆర్ఏపీ తొలిదశను ప్రజలు కచ్చితంగా పాటించాలని స్పష్టం చేసింది. ఈ నిర్ణయాన్ని పర్యావరణ నిపుణులు స్వాగతించారు కానీ, నియంత్రణకు నిర్మాణాత్మక సంస్కరణలు అవసరమని హెచ్చరించారు. 'జీఆర్ఏపీ ఒక కట్టుదిట్టమైన చర్యబీ పంట వ్యర్థాల దహనం సహా అంతర్రాష్ట్ర సమన్వయాన్ని నేరుగా ఎదుర్కోకుండా అనివార్యమైన కాలుష్యాన్ని వాయిదా వేస్తున్నాం' అని సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ అనుమిత రాయ్‌చౌదరి అన్నారు.

# విశాఖలో గూగుల్ డేటా సెంటర్

న్యూఢిల్లీ / అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారిశ్రామిక, సాంకేతిక రంగాల అభివృద్ధిలో మరో కీలక మైలురాయి పడనుంది. ప్రపంచ టెక్ దిగ్గజం గూగుల్ తన డేటా సెంటర్‌ను విశాఖపట్నంలో ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్టు రాష్ట్రానికి రావడం పట్ల సీఎం చంద్రబాబు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ హర్షం వ్యక్తం చేశారు. ఇది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమష్టి కృషికి నిదర్శనమని వారు అభివర్ణించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ రానున్న ఐదేళ్లలో రాష్ట్రంలో గూగుల్ సుమారు 15 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడం సంతోషకరమని తెలిపారు. ఈ భారీ ప్రాజెక్టును విశాఖకు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించిన ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు అశ్వినీ వైష్ణవ్, నిర్మలా సీతారామన్‌లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ కృషిని కూడా ఆయన అభినందించారు. తాను ఎప్పటినుంచో టెక్నాలజీతో అనుసంధానమై ఉన్నానని, హైదరాబాద్‌లో హైటెక్ సిటీ నిర్మాణం నుంచి ఐటీ రంగాన్ని ప్రోత్సహిస్తూ వస్తున్నానని గుర్తుచేశారు. "ప్రతి కుటుంబానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ని చేరువ చేయడంతో పాటు, 'వన్ ఫ్యామిలీ, వన్ ఎంట్రప్రెన్యూర్' విధానం ద్వారా రాష్ట్రంలో పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడమే మా లక్ష్యం" అని చంద్రబాబు స్పష్టం చేశారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ విశాఖలో గూగుల్ డేటా సెంటర్‌తో పాటు సీ కేబుల్ ల్యాండింగ్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేస్తుండటం ఒక గొప్ప పరిణామమని అన్నారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు వంటి దార్శనికత ఉన్న నేతల వల్లే ఇలాంటి ప్రాజెక్టులు సాధ్యమవుతాయని ఆమె ప్రశంసించారు. "కేంద్రంలో, ఏపీలో ప్రగతిశీల విధానాలు, నిర్ణయాల్లో వేగం ఉండటం వల్లే ఇది సాధ్యమైంది. ఇప్పటికే ఏపీలో అనేక సేవలు డిజిటల్ రూపంలో ప్రజలకు అందుతున్నాయి, కాబట్టి ఈ డేటా సెంటర్‌కు ఏపీ సరైన ప్రదేశం" అని ఆమె అభిప్రాయపడ్డారు. 2047 నాటికి 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని చేరుకోవడానికి రాష్ట్రాల మధ్య ఇలాంటి ఆరోగ్యకరమైన పోటీ ఎంతో అవసరమని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కదలనున్న డొంక

ఇవ్వాలని జస్టిస్ నాగరత్న, జస్టిస్ ఆర్ మహదేవన్ ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. ఫోరెన్సిక్ నిపుణుల సమక్షంలో ఆ సమాచారాన్ని తీసుకోవాలని సిట్‌కు సుప్రీం సూచించింది. అయితే క్లౌడ్‌లోని సమాచారం డిలీట్ చేయడానికి ప్రయత్నించినట్లు తేలితే.. తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. ఈ కేసు తదుపరి విచారణను సుప్రీం కోర్టు నవంబర్ 18కి వాయిదా వేసింది. ప్రభాకర్ రావు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై సుప్రీం కోర్టు విచారణ జరిపింది. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం కూడా మధ్యంతర అప్లికేషన్ దాఖలు చేసింది. ప్రభాకర్ రావుకు అరెస్ట్ నుంచి ఇచ్చిన మధ్యంతర రక్షణను రద్దు చేయాలని కోరింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు.

**ఆ విషయాలు తెలిస్తే కోర్టు షాక్ అవుద్ది..**

వాదనల సందర్భంగా దర్యాప్తునకు ప్రభాకర్ రావు సహకరించడం లేదని కోర్టుకు నివేదించారు మెహతా. ప్రభాకర్ రావు గురించి కొన్ని విషయాలు చెబితే కోర్టు కూడా షాక్‌కు గురవుతుందని తెలిపారు. ఈ మేరకు వివరాలు కోర్టుకు సమర్పించారు. ఈ క్రమంలోనే ప్రభాకర్ రావు తన ఐ క్లౌడ్‌లోని ఉన్న సమాచారాన్ని డిలీట్ చేశారని కోర్టు ప్రొటెక్టివ్ ఆర్డర్ ఉన్నా ఇలా చేశాడని సొలిసిటర్ జనరల్ ఆరోపించారు. అయితే సిట్ విచారణలో గతంలో ప్రభాకర్‌రావు సంచలన విషయాలు అంగీకరించిన విషయం తెలిసిందే.

**ప్రభాకర్ రావు పాస్‌వర్డ్ మరిచిపోయారు..**

ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిదింతుడిగా ఉన్న ప్రభాకర్ రావు తరఫున సీనియర్ అడ్వొకేట్ దామ శేషాద్రి నాయుడు వాదనలు వినిపించారు. ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలు కొట్టిపారేశారు. ప్రభాకర్ రావు దర్యాప్తునకు పూర్తిగా సహకరిస్తున్నారని తెలిపారు. ఆయన్ను 11 సార్లు విచారణకు పిలిచారని, 18 గంటలు విచారించారని తెలిపారు. అదంతా వీడియో రికార్డింగ్ అయిందని పేర్కొన్నారు. ఆ వీడియో చూస్తే ఆయన దర్యాప్తునకు సహకరించారో లేదో తేలిపోతుందని వాదించారు. ఇక, తన పాత ఐ క్లౌడ్ అకౌంట్ పాస్‌వర్డ్‌ను ప్రభాకర్ రావు మరిచిపోయారని కోర్టుకు తెలిపారు శేషాద్రి నాయుడు. అయితే ప్రభాకర్ రావు పాస్‌వర్డ్ చెప్పిన తర్వాత.. ఐ క్లౌడ్ సమాచారాన్ని పోలీసులు తెలుసుకుంటే ఈ కేసులో డొంక కదిలే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా 2023 ఎన్నికల సమయంలో ఒక్క రోజే 600 మంది ఫోన్లు ట్యాప్, ఈ లిస్ట్‌లో కాంగ్రెస్ కీలక నేతలు ఉన్నారని అప్పట్లో వచ్చిన వార్తలు సంచలనం సృష్టించాయి.

# బీఆర్ఎస్, కాంగ్రెస్ లలో ఎవరిని గెలిపిస్తారు.?

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)ప్రస్తుతం తెలంగాణలో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక రాజకీయంగా కాకరేపుతోంది. మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణంతో జూబ్లీహిల్స్ బైపోల్స్ రాగా సిట్టింగ్ టికెట్‌ను బీఆర్ఎస్ పార్టీ మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీతకు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇక అధికార కాంగ్రెస్ పార్టీ యువ నేత నవీన్ యాదవ్‌కు అవకాశం కల్పించింది. అయితే బీజేపీ మాత్రం ఇంకా తమ అభ్యర్థిని ఫైనల్ చేయలేదు. ఇప్పటికే జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నామినేషన్ల పర్వం మొదలైనా కమలం పార్టీ మాత్రం అభ్యర్థిని ప్రకటించకపోవడంతో ఆ పార్టీ వర్గాల్లో తీవ్ర గందరగోళం నెలకొంది. ఈ నేపథ్యంలోనే గోషామహల్ ఎమ్మెల్యే, బీజేపీ బహిష్కృత నేత రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలకు తెరతీశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ కాషాయపార్టీ పెద్దలపై తీవ్ర విమర్శలు చేశారు. ముఖ్యంగా బీజేపీ సీనియర్ నేత, కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డిని టార్గెట్‌గా చేస్తూ రాజాసింగ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ మీరు ఎన్ని ఓట్ల తేడాతో ఓడిపోతారని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలతోపాటు మొత్తం తెలంగాణ సమాజం మిమ్మల్ని అడుగుతున్నారని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తారా లేక కాంగ్రెస్‌ని గెలిపిస్తారా అనే ప్రశ్నలు ప్రజల నుంచి సోషల్ మీడియా వేదికగా వస్తున్నాయని రాజాసింగ్, కిషన్ రెడ్డిని ఎద్దేవా చేశారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోకి వస్తుందని తెలిపిన రాజాసింగ్ దానికి ఎంపీగా కిషన్ రెడ్డి ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలోనే కిషన్ రెడ్డి గౌరవం ప్రమాదంలో ఉందని ఈ ఎన్నికల్లో బీజేపీ భారీ ఓట్ల తేడాతో ఓడిపోతే కేంద్ర పెద్దల ముందు మీ ముఖాన్ని ఎలా చూపిస్తారని కొద్దిగా ఆలోచించారా అంటూ ఘాటుగానే కిషన్ రెడ్డిపై విరుచుకుపడ్డారు.

ప్రతీ పార్లమెంట్ నియోజకవర్గం, ప్రతీ అసెంబ్లీ సెగ్మెంట్, ప్రతి డివిజన్‌లో వేలు పెట్టే అలవాటు మీకు ఉందని, కానీ ఈసారి జూబ్లీహిల్స్‌లో చాలామంది వేలు పెడుతున్నారని మండిపడ్డారు. తన జిల్లాను సర్వనాశనం చేసి తనను బీజేపీ పార్టీ నుంచి బయటికి పంపించారని ఒక రోజు మీరు కూడా అలాంటి పరిస్థితి ఎదుర్కొవచ్చని కిషన్ రెడ్డిని రాజాసింగ్ హెచ్చరించారు. ఇక ఇప్పటికే తమ పార్టీ తరఫున జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో ఎవరు పోటీ చేస్తారు అనేది ప్రకటించడంలో ఆలస్యం చేస్తున్న బీజేపీకి రాజాసింగ్ ఎపిసోడ్ మరింత ఇరుకున పడేలా చేస్తోంది.


# ఏపీ-తెలంగాణ మధ్య మళ్లీ పంచాయతీ

నిలువరించాలని ఇప్పటికే పదే పదే కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ విజ్ఞప్తి చేస్తోంది. అయినప్పటికీ వెనక్కి తగ్గని ఏపీ సర్కార్ బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించి ముందడుగు వేస్తూనే ఉంది. ఈ క్రమంలోనే తాజాగా పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు సంబంధించి డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్) రూపొందించాలంటూ చంద్రబాబు సర్కార్ టెండర్ నోటిఫికేషన్ జారీ చేయడం మరోసారి రెండు రాష్ట్రాల మధ్య పంచాయితీకి కారణం అయింది. ఈ నేపథ్యంలోనే పోలవరం- బనకచర్ల లింకు ప్రాజెక్టు విషయంలో చంద్రబాబు ప్రభుత్వాన్ని నిలువరించాలని తెలంగాణ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శికి తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా తాజాగా లేఖ రాశారు. బనకచర్ల లింక్ ప్రాజెక్ట్ విషయంలో గతంలోనే తెలంగాణ ఫిర్యాదు చేసినట్లు ఆ లేఖలో రాహుల్ బొజ్జా గుర్తు చేశారు. ఈ ప్రాజెక్ట్ డీపీఆర్ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తాజాగా టెండర్ నోటిఫికేషన్ జారీ చేసిన విషయాన్ని అందులో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలకు నష్టం కలిగించే విధంగా నిబంధనలు, ఆంధ్రప్రదేశ్ విభజన చట్టానికి వ్యతిరేకంగా ఈ బనకచర్ల లింక్ ప్రాజెక్టును చేపట్టకుండా చూడాలని కేంద్రాన్ని కోరారు. ఈ విషయంలో ఇప్పటికే కేంద్ర జలసంఘం, పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ, గోదావరి, కృష్ణా నదీ యాజమాన్య బోర్డులకు తెలంగాణ సర్కార్ లేఖ రాయగా తాజాగా కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శికి కూడా లేఖ రాయడంతో ఈ వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పోలవరం - బనకచర్ల విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిలువరించాలని విజ్ఞప్తి చేశారు. టెండర్లు, భూ సేకరణ విషయంలో చంద్రబాబు సర్కార్ ముందుకెళ్లకుండా చూడాలని కోరారు. తాజాగా ఈ టెండర్‌ను రద్దు చేయాలని సీడబ్ల్యూసీకి లేఖ రాసింది. బనకచర్ల టెండర్, సర్వే నిలిపివేయాలని విజ్ఞప్తి చేసింది. ఎలాంటి పరిస్థితుల్లోనూ పోలవరం - బనకచర్ల లింక్ ప్రాజెక్టును కేంద్రం ఆమోదించవద్దని కోరింది. పోలవరం డీపీఆర్‌కు విరుద్ధంగా ఈ బనకచర్ల టెండర్ ఉందని తెలంగాణ సర్కార్ ఆరోపించింది. మరోవైపు.. ఈ పోలవరం - బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన ఈ బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణానికి ఎట్టి పరిస్థితుల్లోనూ తాము అంగీకరించే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ ప్రాజెక్టును అడ్డుకుని తీరుతామని స్పష్టం చేశారు.

ఈ బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌ను స్వయంగా కలిసి లిఖితపూర్వకంగా తెలంగాణ తరఫున అభ్యంతరాలను వివరించినట్లు మంత్రి ఉత్తమ్ వెల్లడించారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉన్నప్పటికీ.. తాము ఆల్మట్టి ఎత్తు పెంచడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని గుర్తు చేశారు. తెలంగాణకు కృష్ణా జలాల్లో రావాల్సిన నీటి వాటాపై తాము ట్రిబ్యునల్ ఎదుట సమర్థంగా వాదనలు వినిపించామని ఈ విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడేది లేదని ఉత్తమ్ వివరించారు.

# హరియాణా ఐపీఎస్ మృతి కేసులో బిగ్ ట్విస్ట్

హరియాణా సీనియర్ ఐపీఎస్ పూరన్ సింగ్ ఆత్మహత్య కేసులో మరో మలుపు తిరిగింది. పూరన్‌సింగ్ కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసు అధికారి ఆత్మహత్య చేసుకున్నారు. విచారణ బృందంలోని ఏఎస్ఐ సందీప్ తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ప్రస్తుతం రోహ్‌తక్ సైబర్ సెల్‌లో పనిచేస్తున్న ఏఎస్ఐ, పూరన్‌సింగ్ ఆత్మహత్య కేసు విచారణ బృందంలో ఉన్నారు. అయితే, పూరన్‌ను లక్ష్యంగా చేసుకుని ఆ అధికారి తన సూసైడ్ నోట్‌లో ఆరోపణలు చేసినట్లు జాతీయ మీడియాలో వార్తలు వచ్చాయి.పూరన్ ఓ అవినీతి అధికారి అంటూ మూడు పేజీల సూసైడ్ నోట్ రాయడంతో పాటు సెల్ఫీ వీడియో తీసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పూరన్ ఓ అవినీతి అధికారి అంటూ సూసైడ్ లేఖలో సందీప్ ఆరోపించారు. అవినీతి కేసులో శిక్ష పడుతుందన్న భయంతోనే పూరన్ ఆత్మహత్య చేసుకున్నట్లు లేఖలో పేర్కొన్నారు. నిజాలు వెలుగులోకి రావడం కోసం తన జీవితాన్ని త్యాగం చేస్తున్నట్లు సందీప్ లేఖలో రాశారు. రోహ్‌తక్-పానీపట్ రోడ్డులోని పంట పొలాల్లోని ఓ గది దగ్గర సందీప్ కుమార్ మృతదేహం అనుమానాస్పదంగా లభ్యమైంది. సూసైడ్ నోట్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు, ఆత్మహత్యకు ముందు తీసుకున్న సెల్ఫీ వీడియోను పరిశీలిస్తున్నట్లు చెప్పారు."సందీప్ చాలా నిజాయితీ, నిబద్ధతో పనిచేసే వ్యక్తి. ఆయన మృతదేహం పంట



పొలాల్లోని ఓ గదిలో లభ్యమైంది. ఫోరెన్సిక్ టీమ్‌ను ఘటనా స్థలానికి పిలిచాం. దీనిపై దర్యాప్తు చేపట్టాం. ప్రస్తుతం ఆయన సైబర్ సెల్‌లో పని చేస్తున్నారు."కాగా, అంతకుముందు ఆత్మహత్య చేసుకున్న హరియాణా అధికారి పూరన్‌కుమార్ కుటుంబ సభ్యులకు వెంటనే న్యాయం చేయాలని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ డిమాండ్ చేశారు. చండీగఢ్ వెళ్లిన ఆయన, పూరన్‌కుమార్ భార్య, తల్లి, ఇతర కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రభుత్వ ఉద్యోగం చేసే ఉన్నతాధికారే వివక్షకు గురికావడం దాన్ని తట్టుకోలేక ప్రాణాలు తీసుకుంటున్నారంటే దేశంలో పరిస్థితులు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చని రాహుల్‌గాంధీ అన్నారు. పూరన్‌కుమార్ కుటుంబసభ్యులకు హామీ ఇచ్చిన మేరకు ఆయన ఆత్మహత్యకు బాధ్యులైన అధికారులపై తక్షణమే చర్యలు చేపట్టాలని రాహుల్‌గాంధీ డిమాండ్ చేశారు.2001 బ్యాచ్ హరియాణా క్యాడర్‌కు చెందిన పూరన్ కుమార్ ఇటీవల చండీగఢ్‌లోని తన నివాసంలో రివాల్వర్‌తో కాల్చుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. కుల వివక్ష, వేధింపులు, అవమానాలతోనే బలవన్మరణానికి పాల్పడుతున్నట్లు ఆయన సూసైడ్ నోట్‌లో చెప్పారు. ఇందులో ఎనిమిది మంది అధికారుల పేర్లను చేర్చారు. ఈ కేసుకు సంబంధించి వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న డీజీపీ శత్రుజీత్ కపూర్‌ను రాష్ట్ర ప్రభుత్వం సెలవుపై పంపింది. అర్ధరాత్రి డీజీపీకి ఫోన్ చేసి సెలవుపై వెళ్లాలని ఆదేశించినట్లు ముఖ్యమంత్రి కార్యాలయ సిబ్బంది తెలిపారు. ఆయన స్థానంలో ఐపీఎస్ ఓం ప్రకాశ్ సింగ్‌కు హరియాణా డీజీపీగా అదనపు బాధ్యతలను అప్పగిస్తూ గవర్నర్ నిర్ణయం తీసుకున్నారు. రోహ్‌తక్ ఎస్పీ నరేంద్ర బిజార్నియాను బదిలీ చేసింది. ఈ కేసు దర్యాప్తునకు చండీగఢ్ పోలీసులు ఆరుగురు సభ్యులతో కూడిన ప్రత్యేక బృందాన్ని ఏర్పాటుచేసింది ప్రభుత్వం.

## పల్లె పండగ 2.0తో గ్రామాల రూపురేఖలు మార్చేయాలి

లక్ష్యంగా అధికారులు పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణతేజ, ఓఎస్డీ వెంకటకృష్ణ, ఇంజనీరింగ్ చీఫ్ బాలు నాయక్ సహా పలువురు సీనియర్ అధికారులు పాల్గొన్నారు. పల్లె పండగ 2.0 అమలుకు అనుసరించాల్సిన వ్యూహాలపై సమావేశంలో కూలంకషంగా చర్చించారు.

## జూబ్లీహిల్స్ ఓటర్ లిస్టులో 20,000 ఫేక్ ఓట్లు

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటర్ లిస్టులో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని, కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగం చేసి ఫేక్ ఓటర్లను నమోదు చేసిందని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు (కేటీఆర్) సంచలన ఆరోపణలు చేశారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ప్రజెంటేషన్ ఇచ్చారు. తెలంగాణ భవన్‌లో జరిగిన ప్రజెంటేషన్‌లో కేటీఆర్ ఓటర్ లిస్టులోని అవకతవకలను పవర్‌పాయింట్ స్లైడ్‌లు, డాక్యుమెంట్లతో సహా వివరించారు. జూబ్లీహిల్స్‌లో సుమారు 20,000 డూప్లికేట్ మరియు ఫేక్ ఓట్లు ఉన్నాయని ఆరోపించారు. ఇందులో 15,000 ఓట్లు చిరునామాలు లేకుండా నమోదు అయ్యాయి. సుమారు 400 పోలింగ్ బూత్‌లలో ప్రతి బూత్‌కు 50 ఫేక్ ఓట్లు ఉన్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేసి, లోయర్ లెవల్ అధికారులతో కలిసి ఫేక్ ఓట్లు యాడ్ చేసిందని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా మంత్రులు జూబ్లీహిల్స్‌లోకి వచ్చి, ప్రభుత్వ వనరులను దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు.

రాహుల్ గాంధీ జాతీయ స్థాయిలో చేసిన ఓట్ చోరీ ఆరోపణలు స్థానిక స్థాయిలో ప్రతిబింబిస్తోందని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఒకే వ్యక్తికి 2-3 ఓటర్ ఐడీలు ఉన్నాయి. పేర్లలో స్పెల్లింగ్ మార్పులతో మల్టిపుల్ ఎంట్రీలు. ఒకే ఇంటి చిరునామాపై 150-200 ఓట్లు నమోదు. ఒక చిన్న ఇంట్లో 100కి పైగా ఓట్లు ఉన్నాయన్నారు. 12,000 అన్‌వాలిడ్ ఓట్లు డిలీట్ అయినప్పటికీ, మళ్లీ 20వేల ఓట్లు పెరిగినట్లుగా చూపిస్తున్నారని అన్ని ఓట్లు ఎక్కడ నుంచి వచ్చాయని కేటీఆర్ ప్రశ్నించారు. కేటీఆర్ ఎలక్షన్ కమిషన్‌కు అప్పీల్ చేసి, పూర్తి విచారణ చేపట్టాలని, అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని, కాంప్రమైజ్డ్ ఫీల్డ్ అధికారులను ట్రాన్స్‌ఫర్ చేయాలని కోరారు. "ఫ్రీ అండ్ ఫెయిర్ ఎలక్షన్స్ నిర్వహించాలి " అని డిమాండ్ చేశారు. అయితే ఈ ఆరోపణలను ఎన్నికల అధికారులు తిరస్కరించారు. జూబ్లీహిల్స్‌లో కొత్త ఎన్‌రోల్‌మెంట్స్ జరగలేదు. ఆరోపించిన ఓటర్లు గత ఎలక్షన్ రోల్స్‌లోనే ఉన్నారు" అని డీఈఏ ప్రకటించింది. బీఆర్ఎస్ ఆరోపణలపై పూర్తి విచారణ జరుగుతుందని, కానీ ఫేక్ ఓట్లు లేవని స్పష్టం చేసింది.

## తెలంగాణ జిల్లాల్లో కవిత యాత్ర

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)తెలంగాణ రాజకీయాల్లో ఇటీవలి కాలంలో కల్వకుంట్ల కవిత పెను సంచలనంగా మారారు. బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన కవిత ఆ పార్టీలోని కొందరు నేతలపై సంచలన ఆరోపణలు గుప్పించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే తెలంగాణ అస్తిత్వం కోసం పోరాటం చేయనున్నట్లు ప్రకటించిన కల్వకుంట్ల కవిత తెలంగాణ జాగృతి పేరుతో రకరకాల కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ క్రమంలోనే తాజాగా కల్వకుంట్ల కవిత భవిష్యత్ కార్యాచరణకు సంబంధించిన కీలక నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ వ్యాప్తంగా యాత్ర చేపట్టాలని కల్వకుంట్ల కవిత భావిస్తున్నారు. అక్టోబర్ చివరి వారంలో ప్రారంభించనున్న ఈ యాత్రలో భాగంగా తెలంగాణ మొత్తం 33 జిల్లాల మీదుగా కొనసాగేలా ప్రణాళికలు రూపొందించారు. అయితే తన తండ్రి, మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఫొటో లేకుండానే ఈ యాత్రను నిర్వహించాలని కల్వకుంట్ల కవిత నిర్ణయించారు. ఇక ఈ యాత్రలో తన ఫోటోతోపాటు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసిన ప్రొఫెసర్ జయశంకర్ ఫొటోను యాత్ర పోస్టర్లలో డిజైన్ చేయాలని తెలంగాణ జాగృతి శ్రేణులకు కల్వకుంట్ల కవిత ఆదేశాలు జారీ చేశారు.

ప్రస్తుతం ఆమె బీఆర్ఎస్ పార్టీ నుంచి బయటికి వచ్చి సొంతంగా రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వంపై, కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు, పోరాటం చేస్తున్న నేపథ్యంలోనే కేసీఆర్ ఫోటో ఉంటే తమ శ్రేణులకు తప్పుడు సంకేతాలు వెళ్తాయనే ఉద్దేశంతోనే కేసీఆర్ ఫోటో లేకుండా ఈ యాత్రను నిర్వహించాలని భావిస్తున్నారు. ఇక ఇప్పటికే తెలంగాణ మేధావులు, విద్యావంతులతో గత కొంతకాలంగా కల్వకుంట్ల కవిత వరుసగా భేటీ అవుతున్నారు. ఈ క్రమంలోనే యాత్రకు సంబంధించిన పోస్టర్‌ను రేపు(బుధవారం) విడుదల చేయనున్నట్లు జాగృతి వర్గాలు వెల్లడించాయి. ఇక ఈ యాత్రలో భాగంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం కోసం పోరాటాలు చేసి ఇప్పుడు ఎవరూ పట్టించుకోకుండా ఉండే వారిని కల్వకుంట్ల కవిత కలవనున్నారు. అంతేకాకుండా తెలంగాణ వ్యాప్తంగా ఉన్న విద్యావంతులు, సామాజిక వేత్తలతోనూ కవిత ముచ్చటించనున్నారు. తెలంగాణ ప్రజల సంక్షేమం, బీసీ అభివృద్ధి ప్రధాన ఎజెండాగానే తెలంగాణ జాగృతి పనిచేస్తుందని కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. బీసీల హక్కుల విషయంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసాలను ప్రజల ముందు బట్టబయలు చేస్తామని తేల్చి చెప్పారు.

## బీహార్ లో బీజేపీ తొలి జాబితా విడుదల

పాట్నా (ప్రశ్న న్యూస్) వచ్చే నెలలో రెండు విడతలుగా జరగనున్న బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు ఇప్పటికే ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఈ నేపథ్యంలో మరోసారి అధికార పీఠంపై కన్నేసిన బీజేపీ మంగళవారం తమ అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేసింది. బీజేపీ ఈసారి ఎన్నికల్లో రెండు విడతలు కలిపి మొత్తం 101 సీట్లకు పోటీ చేస్తుండగా ఇందులో 71 మంది అభ్యర్థుల పేర్లను మంగళవారం విడుదల చేసింది. ఇందులో ఇద్దరు డిప్యూటీ సీఎంలు సహా పలువుర్ని సీనియర్లకు చోటు దక్కింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం బీజేపీ ప్రకటించిన అభ్యర్థుల తొలి జాబితాలో ఇద్దరు డిప్యూటీ సీఎంలు సామ్రాట్ చౌదరి, విజయ్ సిన్హా చోటు దక్కించుకున్నారు. సామ్రాట్ చౌదరి మరోసారి తారాపూర్ నుంచి బరిలోకి దిగుతున్నారు. విజయ్ సిన్హా లఖీసరాయ్ నుంచి పోటీ చేయనున్నారు. వీరితో పాటు పార్టీ సీనియర్ నేతలు రాం కృపాల్ యాదవ్ (దానాపూర్), ప్రేమ్ కుమార్ (గయ), మాజీ డిప్యూటీ సీఎం తార్కిషోర్ ప్రసాద్ (కతిహార్), అలోక్ రంజన్ ఝా (సహర్స), మంగళ్ పాండే (శివాన్ ) నుంచి పోటీ చేస్తున్నారు.

మరోవైపు పొత్తులో భాగంగా గట్టి పోటీ ఎదురైనా, హిసువా స్థానాన్ని దక్కించుకున్న బీజేపీ అక్కడి నుంచి అనిల్ కుమార్‌ను బరిలోకి దింపుతోంది. మరో సీనియర్ నేత నంద్ కిషోర్ యాదవ్‌కు ఈసారి టికెట్ ఇవ్వలేదు. అతని స్థానంలో రత్నేష్ కుష్వాహ్ పాట్నా సాహిబ్ నుండి పార్టీ అభ్యర్థిగా నిలిచారు. వీటితో పాటు మరికొన్ని మార్పులు కూడా చేశారు. 243 మంది సభ్యులున్న బీహార్ అసెంబ్లీకి నవంబర్ 6 , 11 తేదీల్లో రెండు దశల్లో ఎన్నికలు జరుగుతాయి. నవంబర్ 14న లెక్కింపు జరుగుతుంది. బీహార్ అసెంబ్లీకి జరుగుతున్న ఎన్నికలు బీజేపీకి చావోరేవోగా మారాయి. దీనికి కారణం విపక్షం నుంచి ఎదురవుతున్న గట్టి పోటీయే. ఈసారి బీజేపీ మిత్రపక్షం జేడీయూ బలహీనపడిందన్న వార్తల నేపథ్యంలో అత్యధిక సీట్లు గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే ఈ ఎన్నికల్లో బీజేపీ తీవ్రంగా శ్రమించక తప్పదం లేదు. అభ్యర్థుల ఎంపికలోనూ బీజేపీ పలు జాగ్రత్తలు తీసుకుంటోంది.

## ప్రైవేటు బస్సులో మంటలు- పలువురు సజీవదహనం!

: రాజస్థాన్ జైసల్మేర్‌లో ఓ ప్రైవేట్ బస్సు ఘోర అగ్ని ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో పలువురు సజీవ దహనం కాగా, మరికొంత తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తోంది. జైసల్మేర్ నుంచి జోధ్‌పూర్‌కు వెళ్తున్న బస్సు వార్ మ్యూజియం సమీపంలో ఉన్నప్పుడు అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఆ సమయంలో బస్సులో 50కి మందికి పైగా ప్రయాణికులు ఉన్నారని తెలుస్తోంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను జవహర్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కాగా ఈ అగ్ని ప్రమాదంలో బస్సు పూర్తిగా కాలిపోయింది. ప్రమాదానికి కారణాలు ఇంకా తెలియాల్సి ఉందని పోలీసులు వెల్లడించారు. ఈ అగ్నిప్రమాదంపై జిల్లా కలెక్టర్ ప్రతాప్ సింగ్ మాట్లాడుతూ, బాధితులకు తక్షణ సహాయం, వైద్యం అందించాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు.

"ప్రయాణికుల బస్సు మధ్యాహ్నం 3 గంటల సమయంలో జైసల్మీర్ నుంచి దిల్లీకి బయలుదేరింది. వారిలో చాలా మంది జోధ్‌పూర్‌కు వెళ్తున్నవారు ఉన్నారు. థైయత్ గ్రామం సమీపంలోని ఆర్మీ వార్ మ్యూజియం దాటి దాదాపు 20 కి.మీ దూరం వెళ్లన తరువాత, అకస్మాత్తుగా బస్సు వెనుక భాగం నుంచి పొగ రావడం ప్రారంభమైంది. తరువాత కొద్ది క్షణాల్లోనే వాహనం మొత్తం మంటలు వ్యాపించాయి. దీనితో అందులోని ప్రయాణికులు చాలా మంది కాలిపోయారు. అయితే మంటలు ఎలా వ్యాపించాయో ఇంకా తెలియరాలేదు. ఈ ప్రమాదం గురించి సమాచారం అందిన వెంటనే జిల్లా యంత్రాంగం, పోలీసులు, ఆర్మీ బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. ఓ గంట పాటు శ్రమించిన అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. క్షతగాత్రులను వెంటనే ఆసుపత్రికి తరలించారు" అని పోలీసులు తెలిపారు.మరోవైపు 'రోడ్డుపై పెద్ద ఎత్తున పొగ ఎగసిపడడం చూసి, అక్కడకు వెళ్లాను. తక్షణమే బాధితులను అక్కడ నుంచి తరలించే ప్రయత్నం చేశాను. ఇది జరిగిన సుమారు 50 నిమిషాల తర్వాత పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వచ్చారు' అని ప్రత్యక్ష సాక్షి మహేంద్ర సింగ్ తెలిపారు.జైసల్మీర్ బస్సు ప్రమాదంపై రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ విచారం వ్యక్తం చేశారు. కలెక్టర్, పోలీసు సూపరింటెండెంట్‌తో ఫోన్‌లో మాట్లాడిన ఆయన, బాధితులకు సాధ్యమైనంత సహాయం చేయాలని ఆదేశించారు. మరోవైపు ఈ దుర్ఘటనపై మాజీ సీఎం అశోక్ గహ్లోత్, డిప్యూటీ సీఎం దియా కుమారి, సచిన్ పైలెట్ సహా పలువురు నాయకులు విచారం వ్యక్తం చేశారు.

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
బుధవారం 15 అక్టోబర్ 2025

# పత్తి కొనుగోళ్ళు లేనట్టేనా..??

**- పనులు ప్రారంభం కాని జూలూరుపాడు శాశ్వత మార్కెట్ యాడ్..**

**- సీసీఐ ఆధ్వర్యంలో ప్రారంభం కాని పత్తి కొనుగోలు కేంద్రాలు..**

**- మండలంలో వెలిసిన పత్తి కొనుగోలు కేంద్రాలు..**

**- దళారులకు విక్రయిస్తూ నష్టపోతున్న పత్తి రైతులు..**



జూలూరుపాడు (ప్రశ్న న్యూస్) అక్టోబరు 14 : వానాకాలంలో సాగు చేసిన పత్తి దిగుబడి వస్తోంది. కానీ సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోళ్లు ప్రారంభించలేదు. దీంతో పత్తి రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోతున్నారు. ఈ ఏడాది మండలవ్యాప్తంగా అధికంగా పత్తి సాగుచేశారు. ఇప్పటికే కొన్నిచోట్ల సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోళ్లు ప్రారంభించారు. జూలూరుపాడు ఉప మార్కెట్ మాత్రం ఎప్పుడు ప్రారంభిస్తారో కూడా రైతులకు సమాచారం ఇవ్వడం లేదు. ఇప్పటికే వర్షాల కారణంగా పత్తిపంట సరైన దిగుబడి తగ్గింది. ఎంతో కొంత పత్తి పంట చేతికొచ్చిన తరుణంలో సీసీఐ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయక పోవడంతో రైతులు



దళారులను ఆశ్ర ఇంచాల్సి వస్తుంది.
వర్షాల కారణంగా పత్తి నాణ్యత దెబ్బతిన్నదని వ్యాపారులు ధర తగ్గిస్తున్నారు ప్రస్తుతం మార్కెట్లో క్వింటాలు ధర రూ. 4500 నుంచి రూ.5500 పలుకుతోంది. దళారులు మాత్రం గ్రామాల్లో రైతుల వద్ద నుంచి తక్కువ ధరకే కొనుగోలు చేసి ఇతర రాష్ట్రాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు.

**– పనులు ప్రారంభం కాని జూలూరుపాడు శాశ్వత మార్కెట్ యాడ్.!**

భద్రాద్రిజిల్లా జూలూరుపాడు మండల కేంద్రంలో శాశ్వత మార్కెట్ నిర్మాణానికి కేటాయించిన 10 ఎకరాల స్థలాన్ని రాష్ట్ర మార్కెటింగ్ శాఖ అడిషనల్ డైరెక్టర్ పి రవికుమార్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, జూలూరుపాడులో శాశ్వత మార్కెట్ నిర్మాణానికి ప్రభుత్వం 3.30 కోట్ల రూపాయలను మంజూరు చేసిందని తెలిపారు. ఏన్కూర్ మార్కెట్ కార్యదర్శి బజార్, మరియు సిబ్బంది నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సెప్టెంబర్ 25వ తేదీ నాటికి టెండర్ ప్రక్రియ ముగియనుదని అన్నారు. టెండర్ల ప్రక్రియ అనంతరం పనులను ప్రారంభిస్తామని ఈ ఏడాది నుంచి పత్తి కొనుగోళ్ల ను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మంజూరు చేసిన నిధులతో చెట్లను తొలగించి మట్టిని చదును చేసే పనులను చేపడతామన్నారు. అదేవిధంగా ఒక షెడ్డు, రెండు క్యాబేన్లను నిర్మించడం జరుగుతుందన్నారు. రైతులకు, వ్యాపారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తామన్నారు. కానీ నేటికీ మార్కెట్ యాడ్ నిర్మాణ పనులు ప్రారంభం కాకపోవడంతో ఈ ఏడాది పత్తి కొనుగోలు జరుతుందా లేదా అనే సందేహం అటు రైతులలోనూ, ఇటు హమాలీలలోనూ కలుగుతుంది.



**– పత్తి కొనుగోళ్లలో జూలూరుపాడు అగ్రస్థానం.!**

జూలూరుపాడు ఉపమార్కెట్ పత్తి కొనుగోళ్లలో అగ్రస్థానం కుంట, భద్రాచలం పలు ప్రాంతాలతోపాటు పాటు సరిహద్దు ఆంధ్ర రాష్ట్రంలోని ప్రాంతాల నుంచి కూడా రైతులు ఇక్కడి మార్కెట్కు పత్తిని తీసుకొచ్చి అమ్ముకుంటారు. దసరా పండుగ నుంచి ఉప మార్కెట్ యార్డ్ లో పత్తి కొనుగోళ్లు ప్రతి ఏటా ప్రారంభమై మార్చి నెల వరకు జరుగుతాయి. జూలూరుపాడు మార్కెట్ నుంచి మహబూబాబాద్, వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్ ప్రాంతాల్లోని జిన్నింగ్ జూలూరుపాడు మండల కేంద్రం చిన్న మిల్లులతోపాటు మహారాష్ట్ర, గుజరాత్ వంటి. ఇతర ప్రాంతాలకు కూడా వ్యాపారులు పత్తిని ఎగుమతి చేస్తుంటారు. జూలూరుపాడు ఉప మార్కెట్ పరిధిలో 19 మంది వ్యాపారులు లైసెన్స్ పొంది ఉన్నారు. జూలూరుపాడు మార్కెట్లో 114 మంది హమాలీలు పనిచేస్తున్నారు.

**– మండల కేంద్రంలో వెలిసిన పత్తి కొనుగోలు కేంద్రాలు..!!**

మినీ గుంటూరు గా పేరుందిన జూలూరుపాడు పత్తి మార్కెట్ యార్డ్ సకాలంలో నిర్మాణం చేపట్టకపోవడంతో సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో జూలూరుపాడు మండల కేంద్రంలోని కొందరు వ్యాపారస్తులు ప్రైవేట్ బిల్డింగులు అద్దెకు తీసుకొని పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వలన రైతులు దళారులను ఆశ్రయిస్తున్నారు ఇదే అదునుగా కొందరు దళారులు మాత్రం రైతుల వద్దనుంచి తక్కువ ధరకే కొనుగోలు చేసి ఇతర రాష్ట్రాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు తక్షణమే ప్రభుత్వ యంత్రాంగం సీసీ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతులు వేడుకుంటున్నారు.

## నష్టపోయిన రైతుల్నిఆదుకోవాలి రైతుసంఘం.



తల్లాడ, అక్టోబర్ 14 (ప్రశ్నన్యూస్) : స్థానిక మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పత్తి వరి పంటలను పరిశీలించడం జరిగింది సంబంధిత రైతులు మాట్లాడుతూ ప్రతి ఎకరాకు మూడు నుండి నాలుగు క్వింటాలు మాత్రమే వస్తుందని పత్తి ఎకరాకు 60000 పెట్టుబడి పెట్టి పంట చేతికి వచ్చే దశలో అధిక వర్షాల వల్ల పత్తి పూర్తిగా రాలిపోయిందని ఎకరాకు 40 నుంచి 50 వేలు నష్టం వాటిలిందని వరి పంట చేతికి వచ్చే దశలో వైరస్ వాతావరణ పరిస్థితుల వల్ల పంట మొత్తం ఎరుపు రంగు వచ్చి ఎకరాకు 30 వేలు పైగా నష్టం జరిగిందని రైతు సంఘం ముందు రైతులు తెలిపారు ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ మాట్లాడుతూ నష్టపోయిన పంటలను వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా సర్వే చేయించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ప్రధానమంత్రి ఫసల్ బీమా పథకం రైతులను దోపిడీ చేసే పథకంగా మారిందని విమర్శించారు ఆదుకోవాల్సిన భీమా పథకం నుండి ప్రభుత్వం తప్పుకోవటం ప్రైవేట్ కంపెనీలో చేతుల్లో వెళ్లడం వలన రైతుల తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు . ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు శీలం సత్యనారాయణ రెడ్డి , మండల కార్యదర్శి నల్లమోతు మోహన్ రావు , సీనియర్ నాయకులు గుంటుపల్లి వెంకటయ్య, అయినాల రామలింగేశ్వర రావు, సత్తెనపల్లి నరేష్ ,స్థానిక రైతులు పాల్గొన్నారు.

## 60గజాల స్థలం విషయంలో తమ పై దాడిచేశారంటు పోలీసులకు పిర్యాదు



చర్లపల్లి(ప్రశ్నన్యూస్)చర్లపల్లి పారిశ్రామికవాడ ఫేజ్ 2 లో గల ఆశా ఫోర్జింగ్ పరిశ్రమకు చెందిన 60 గజాల భూమిని పక్కన ఉన్న ఖాళీ స్థలానికి సంబంధించిన యజమాని రాజశేఖర్ రెడ్డి ఆ 60 గజాల భూమి కూడా తనదేనంటూ కబ్జా చేసేందుకు ప్రయత్నిఅంటున్నాడని ఆశా ఫోర్జింగ్ పరిశ్రమ యజమాని రవికుమార్ ఆరోపించారు. కాగా గత ఏడాదే ఈ విషయంపై పోలీసులకు పిర్యాదు చేయడంతో పోలీసులు ఇద్దరినీ పిలిచి కోర్టుకు వెళ్ళమని సూచించారన్నారు. కోర్టుకు వెళితే ఇద్దరూ కోర్టు తీర్పు వచ్చే వరకు స్థలం వద్దకు వెళ్లవద్దని ఆదేశించింది. ఈ క్రమంలో ఈనెల 6వ తేదీన ఆశా ఫోర్జింగ్ పరిశ్రమ బయట ఏర్పాటు చేసుకున్న సీసీ కెమెరాలను దొంగిలించి రాత్రి 12 గంటల సమయంలో కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు రాళ్లతో పరిశ్రమపై దాడి చేశారని రవికుమార్ తెలిపారు. రాళ్ళదాడిలో కంపెనీ భవనం అద్దాలు, రెండు కార్ల అద్దాలు పగిలిపోయాయి. అదృష్ట వశాత్తూ అక్కడే సెక్యూరిటీ సిబ్బంది తృటిలో తప్పించుకున్నారని ఆవేదనకు గురయ్యారు. ఈ విషయమై పోలీసులకు పిర్యాదు చేసిన క్రమంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారన్నారు. అయినా సరే 11వ తేదీన 2 జేసీబీల సహాయంతో ఆశా ఫోర్జింగ్ పరిశ్రమకు చెందిన మిషనరీని రోడ్డుపై పడేశారని, దీనిపై కూడా పోలీసులకు పిర్యాదు చేశామని ఆశా ఫోర్జింగ్ పరిశ్రమ యజమాని రవికుమార్ తెలిపారు. అంతే కాకుండా కొంతమంది వ్యక్తులు, కార్లు, బైకులపై తాము ఎక్కడికి వెళ్లినా వెంబడిస్తున్నారని భయాందోళనకు గురయ్యారు. వారితో నాకు ప్రాణహాని ఉందని వెంటనే పోలీసులు పట్టించుకుని వారిపై కఠిన చర్యలు తీసుకుని తనకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని రవికుమార్ వేడుకున్నారు.

## పోలీసుల దాతృత్వం..

**- మల్లారం గ్రామపంచాయతీకి ఫ్రీజర్ బాక్స్ వితరణ..**



తల్లాడ, అక్టోబర్ 14 (ప్రశ్నన్యూస్): మండల పరిధిలో మల్లవరం గ్రామానికి చెందిన కానిస్టేబుళ్లు గ్రామంలో ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకుంటూ, పలు సేవా కార్యక్రమాలు చేస్తూ ఔదార్యాన్ని చాటుకుంటూ గ్రామస్తుల మన్నులను పొందుతున్నారు. దీనిలో భాగంగా మంగళవారం మల్లవరం గ్రామపంచాయతీకి రూ.70వేల విలువైన ఫ్రీజర్ బాక్స్ (శీతల శవపేటిక) పంచాయతీ కార్యదర్శి సిద్ధిక్ మియాకు అందజేశారు. గ్రామస్తులు చనిపోయిన సమయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన కానిస్టేబుల్స్ వారి ఆర్థిక సహాయంతో ఫ్రీజర్ బాక్సును గ్రామానికి వితరణ చేశారు. మల్లారం కానిస్టేబుల్స్ గ్రామానికి చేస్తున్న సేవలకు గ్రామ పెద్దలు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మల్లారం కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

### వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలనిడీసిపీ కోటిరెడ్డి




మేడ్చల్ (ప్రశ్న న్యూస్) వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ ను పాటించాలని వాహనదారులకు డిసిపి కోటిరెడ్డి సూచించారు. మంగళవారం డిసిపి కోటిరెడ్డి, ఆధ్వర్యంలో ఎసిపి శంకర్ రెడ్డి, సీఐ సత్యనారాయణ మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని కేఎల్ఆర్ వెంచర్ కాలనీలో ద్విచక్ర వాహన దారుల వద్ద హెల్మెట్, లైసెన్స్, ఆర్సీ తనిఖీలు చేశారు. 86 వాహనాలు తనిఖీ చేయగా లైసెన్స్ బండి కాగితాలు లేని 30 మందిపై కేసు నమోదు చేశారు. రూ. 19 ల పెండింగ్ ఛానల్ ను కట్టించుకున్నారు. ఈ సందర్భంగా డిసిపి కోటిరెడ్డి మాట్లాడుతూ ట్రాఫిక్ రూల్స్ వ్యతిరేకంగా వాహనదారులు నడుచుకుంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ద్విచక్ర వాహనాలు నడిపే వాహనదారులు తప్పకుండా హెల్మెట్, ఆర్సీ, లైసెన్స్ పొంది ఉండాలన్నారు. వాహనాలకు ఉన్న పెండింగ్ చలాన్లు కట్టాలని, వాహనాలకు చలన్లు ఉంటే వాహనాలను సీజ్ చేస్తామని డిసిపి కోటిరెడ్డి హెచ్చరించారు.

# ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి లో సమగ్ర సీపీఆర్ అవగాహన కార్యక్రమం





నిజామాబాద్ (ప్రశ్నన్యూస్) నిజామాబాద్ జిల్లా లోని ఆరోగ్య, వైద్య ,కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా 13,17 అక్టోబర్ 2025 మధ్య నిర్వహిస్తున్న కార్డియో. పల్మనరీ రీసస్సిటేషన్ (సీపీఆర్) అవగాహన వారోత్సవం లో భాగంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జిజిహెచ్) నిజామాబాద్‌లో నర్సింగ్ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది, శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బంది కోసం ఒక సమగ్ర సీపీఆర్ అవగాహన, ప్రాక్టికల్ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా డా. జలగం తిరుపతి రావు, హెచ్‌ఓడి అండ్ ప్రొఫెసర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ జనరల్ మెడిసిన్ మార్గదర్శనం అందించగా డా. శివకృష్ణ అసిస్టెంట్ ప్రొఫెసర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎమర్జెన్సీ మెడిసిన్, డా. ప్రత్యూష, అసిస్టెంట్ ప్రొఫెసర్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ యానస్థీషియాలజీ డెమో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా. పి. శ్రీనివాస్, సూపరింటెండెంట్, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, నిజామాబాద్, డా. విజయ్ కుమార్, హెచ్‌ఓడి అండ్ ప్రొఫెసర్, జనరల్ సర్జరీ డిపార్ట్‌మెంట్, చంద్రకళ, నర్సింగ్ సూపరింటెండెంట్ గ్రేడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 180 మందికి పైగా పాల్గొన్నారు.

# ఏసీబీ వలకు చిక్కిన సర్వేయర్

**-20 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టివేత**

**-సర్వే కోసం రూ. 30 వేలు డిమాండ్**



సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు మరో అవినీతి అధికారిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. సిరిసిల్ల తహశీల్దార్ కార్యాలయంలో సర్వేయర్‌గా పనిచేస్తున్న వేణు లంచం తీసుకుంటుండగా ఏసీబీ వలలో చిక్కాడు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 10వ వార్డు చిన్న బోనాల గ్రామానికి చెందిన రైతు ప్రవీణ్ తన 3 ఎకరాల భూమి సర్వే నిమిత్తం సర్వేయర్ వేణును సంప్రదించారు. సర్వే చేసి రిపోర్ట్ ఇవ్వడానికి వేణు ఏకంగా రూ. 30 వేలు డిమాండ్ చేశాడు. ఈ క్రమంలో ప్రవీణ్ మొదటగా రూ. 10 వేల రూపాయలు చెల్లించాడు. సర్వే పూర్తయిన తర్వాత మిగిలిన 20 వేల రూపాయలు తీసుకుంటుండగా అవినీతిని సహించలేని ప్రవీణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు మెరుపు దాడి చేసి వేణును పట్టుకున్నారు. లంచం తీసుకుంటున్న సమయంలోనే సర్వేయర్ వేణును ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సర్వేయర్‌పై గతంలోనూ పలు అవినీతి ఆరోపణలు ఉన్నట్లు తెలుస్తోంది. నిందితుడిపై కేసు నమోదు చేసి తదుపరి విచారణ నిమిత్తం ఏసీబీ కోర్టులో హాజరుపరచనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే వెంటనే ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని అధికారులు ప్రజలకు తెలియజేశారు.

# బాలికలు సురక్షితంగా, విద్యావంతులుగా ఎదగాలి

సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) బాలికలు సురక్షితంగా, విద్యావంతులుగా, స్వయం సమర్థులుగా ఎదగడానికి సమాజంలోని ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, చైర్ పర్సన్ జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు పుష్పలత ఎఫ్ ఏ సి అన్నారు. జిల్లా కేంద్రంలోని కుసుమరామయ్య జడ్పీహెచ్ఎస్ లో అంతర్జాతీయ బాలికల దినోత్సవం కార్యక్రమంను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి, చైర్ పర్సన్ జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు పుష్పలత ఎఫ్ ఏ సి మాట్లాడుతూ ప్రతి బాలికా గౌరవంగా జీవించే హక్కు కలిగి ఉందని తెలిపారు. చట్టాలపై ప్రతి మహిళ అవగాహన పెంచుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం పోటీ విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి రాధిక జైస్వాల్ మాట్లాడుతూ



ఈ బహుమతులు జాతీయ లీగల్ సర్వీసెస్ అథారిటీ తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ యొక్క ఏ ఈ జి ఐ ఎస్ కింద స్పాన్సర్ చేయబడి తీసుకోబడ్డాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల పట్టణ ఎస్ఐ వినీత రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ మోతిలాల్, ఎ.వేణు న్యాయవాది, జి.ఆంజనేయులు న్యాయవాది, సిహెచ్.భాస్కర్, లోక్ అదాలత్ సభ్యులు పాల్గొన్నారు.

# నేడు మండల వ్యాప్తంగా గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు ప్రారంభం

**- మండలంలోని పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**- రైతులు తమవెంట ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకురావాలి**

**- మండల పశు వైద్యాధికారి : డాక్టర్ ఎర్ర సతీష్**




బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో గేదెలు,ఆవులు,ఎద్దులు, మూడు నెలల పైబడిన దూడలు/లేగలకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేయనున్నట్టు బోయినిపల్లి మండల ప్రాథమిక పశు వైద్యశాల అధికారి డాక్టర్ ఎర్ర సతీష్ తెలిపారు.ఈ కార్యక్రమం నేటి అక్టోబర్ 15(బుధవారం) నుండి నవంబర్ 16, 2025 (గురువారం)వరకు రెండు రోజులపాటు కొనసాగనుందని,రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ పశువులను గాలి కుంటు వ్యాధి బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.తమ పశువులకు టీకా వేయించుకునే సమయంలో రైతులు తమ ఆధార్ కార్డు తప్పనిసరిగా వెంట తెచ్చుకోవాలని ఆయన డాక్టర్ సతీష్ పేర్కొన్నారు.

# మేడ్చల్ మార్వాడి యువమంచ్ అధ్యక్షులుగా మోహన్ లాల్ చౌదరి



మేడ్చల్ ( ప్రశ్న న్యూస్) మేడ్చల్ మార్వాడి యువ మంచ్ అధ్యక్షులుగా మోహన్ లాల్ చౌదరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మేడ్చల్ మార్వాడి యువ మంచ్ నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మోహన్ లాల్ చౌదరి, ఉపాధ్యక్షులుగా హేమారాం పటేల్, జయేష్ సోలంకి, ప్రధాన కార్యదర్శిగా సోహన్ లాల్ చౌదరితో పాటు నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన మోహన్ లాల్ చౌదరి మాట్లాడుతూ తనపై విశ్వాసంతో అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు మార్వాడి యువ మంచ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. మార్వాడీల అభ్యున్నతికి ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఓ ఈ ఎఫ్ సి సి పి సి తెలంగాణ రాష్ట్ర చైర్మన్ జంతారం చౌదరి, వైస్ చైర్మన్ అనిల్ జైన్, రాజస్థానీ సంఘ్ ప్రెసిడెంట్ కైలాష్ శర్మ, వీర్ గుర్జార్ సమాజ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బహదూర్ గుర్జార్, మార్వాడి యువ మంచ్ మేడ్చల్ మాజీ అధ్యక్షులు విక్రమ్ గుర్జార్, శేషారాం సిర్వి, కమలేష్ చౌదరి, ఈశ్వర్ సింగ్ సురేష్ దేవుడా, సురేష్, మార్వాడి యువ మంచ్ మేడ్చల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఓట్ చోర్ గద్దె చోడ్ కార్యక్రమం



శ్రీకాళహస్తి,(ప్రశ్న న్యూస్) శ్రీకాళహస్తిలో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు, ఏ.పీ.సీ.సీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు సోనియా గాంధీ విచార్ మంచ్ ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షులు అర్జున గురుమూర్తి, అధ్యక్షతన ఓట్ చోర్ గద్దె ఛోడ్ నిరసన కార్యక్రమం మంగళం వారం నాయుడుపేటలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి కార్యదర్శి భాస్కర్ రావు, తిరుపతి జిల్లా మైనార్టీ సెల్ జనరల్ సెక్రెటరీ షేక్ కరీముల్లా, నాయుడుపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నాగూర్, మాజీ జనరల్ సెక్రెటరీ నిత్యానందం పాల్గొన్నారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ,భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన బాబాసాహెబ్ అంబేద్కర్ ,ఇచ్చి నటువంటి రాజ్యాంగ విరుద్ధంగా దొంగ ఓట్ల గెలుపుతో పరిపాలన చేస్తున్నారని రాజ్యాంగాన్ని భారతదేశ ప్రజల ఓటు హక్కులను హరించి వేస్తున్నారని ఎన్నికల కమిషనర్ కి రాహుల్ గాంధీ మీడియా ముందర అనేక రాష్ట్రాలలో కొన్ని లక్షల దొంగ ఓట్లను సాక్షాధారాలతో మీడియా ముందు బయటపెట్టిన ఇంతవరకు సమాధానం చెప్పలేదని చెప్పారు.దొంగ ఓట్లతో గద్దె ఎక్కిన నరేంద్ర మోడీ గద్దె దిగే వరకు మన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు మొదలవుతాయని హెచ్చరించారు. నరేంద్ర మోడీ ,ఓటు దొంగ గద్దె దిగు ఓట్ చోర్ గద్దె ఛోడ్ అను నివాదంతో నిరసన కార్యక్రమం చేపట్టి సంతకాల సేకరణ కార్యక్రమం చేశారు.

## పాకిస్థాన్ మరోసారి దాడికి ప్రయత్నం చేయవచ్చు: లెఫ్టినెంట్ జనరల్ మనోజ్ కుమార్

పాకిస్థాన్ మరో దాడికి ప్రయత్నించే అవకాశం ఉందని వెస్టర్న్ ఆర్మీ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ మనోజ్ కుమార్ కటియార్ హెచ్చరించారు. జమ్ము కశ్మీర్‌లో ఆయన మాట్లాడుతూ, పహల్గామ్ తరహాలో పాకిస్థాన్ మరో దాడికి ప్రయత్నిస్తే భారత్ నుంచి తీవ్ర ప్రతిస్పందన ఉంటుందని స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా గట్టిగా బదులిచ్చినప్పటికీ పాకిస్థాన్ తన వైఖరిని మార్చుకోవడం లేదని విమర్శించారు.పాకిస్థాన్ ప్రతి కదలికపై దృష్టి సారించామని మనోజ్ కుమార్ వెల్లడించారు. ఈసారి అలాంటి దుశ్చర్యకు పాల్పడితే మనం ఇచ్చే సమాధానం తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. పాకిస్థాన్ దుందుడుకు చర్యలకు పాల్పడితే ఈసారి గట్టి గుణపాఠం చెబుతామని భారత సైన్యం గత నెలలోనే స్పష్టం చేసింది.ఏప్రిల్ 22న జమ్ము కశ్మీర్‌లోని పహల్గామ్‌కు సమీపంలో ఉన్న ప్రముఖ పర్యాటక ప్రాంతం బైసరన్ లోయలో ఉగ్రవాదులు మారణహోమానికి పాల్పడిన విషయం తెలిసిందే.

# గూగుల్ రాకతో ప్రపంచమంతా ఏపీ వైపు చూస్తోంది - ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

**-అభివృద్ధి వికేంద్రీకరణకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం**

**-నాడు హైదరాబాద్, నేడు విశాఖ అభివృద్ధి సీఎం చంద్రబాబుకే సాధ్యం**

**-డేటా సెంటర్ ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం**

**-సీఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి**



నెల్లూరు బ్యూరో ( ప్రశ్న న్యూస్)ప్రపంచ స్థాయి సంస్థలను రాష్ట్రానికి తీసుకువస్తూ అభివృద్ధి వికేంద్రీకరణను చేతల్లో చూపిస్తున్న సీఎం నారా చంద్రబాబు నాయుడు గారు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళుతున్నారని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. విశాఖపట్నం కేంద్రంగా 1.33 లక్షల కోట్ల పెట్టుబడితో గూగుల్ సంస్థ డేటా సెంటర్ ఏర్పాటు చేయనుండటంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇది రాష్ట్ర అభివృద్ధిలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. రూ.1.33 లక్షల కోట్ల పెట్టుబడులతో 2 లక్షల ఉద్యోగాలు రాష్ట్రానికి తీసుకువచ్చిన సీఎం చంద్రబాబు కి, మంత్రి నారా లోకేష్ , కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర సాంకేతిక రంగంలో వినూత్న మార్పులు చోటు చేసుకుంటాయని, సాంకేతికంగా దేశంలో రాష్ట్రం తొలిస్థానంలో నిలుస్తుందన్నారు. ప్రపంచం మొత్తం నేడు సిటీ ఆఫ్ డెస్టినీ గా విశాఖ వైపు చూసేలా సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ చొరవ చూపారన్నారు. ప్రపంచంలో అమెరికా తర్వాత అతిపెద్ద, దేశంలోనే తొలి ఏఐ హబ్‌ను గూగుల్ క్లౌడ్ సంస్థ విశాఖలో ఏర్పాటు చేయబోతోందన్నారు. ఈ డేటా సెంటర్ ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడంతో పాటు వ్యవసాయం, వైద్యం, విద్య రంగాలు మెరుగుపడతాయన్నారు. ఈ డేటా సెంటర్ అంతర్జాతీయ నెట్వర్కు కనెక్ట్ చేసి, దేశంలోని వివిధ ప్రాంతాల్లోని డిజిటల్ ఆధారిత వ్యవస్థలకు గూగుల్ అనుసంధానం చేయనుంది. దీంతో అంతర్జాతీయ స్థాయిలో విశాఖపట్నం కనెక్టివిటీ కేంద్రంగా మారనుందన్నారు.

# పోలీస్ విధుల్లో క్రమశిక్షణ, బాధ్యత అవసరం





**- గ్రామ పోలీస్ అధికారులు తరచుగా గ్రామాల్లో పర్యటించాలి**

**జిల్లా ఎస్పీ : మహేష్ బీ గితే**

**- గంభీరావుపేట పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ**


గంభీరావుపేట (ప్రశ్న న్యూస్)రాజన్న సిరిసిల్ల జిల్లా, గంభీరావుపేట పోలీస్ స్టేషన్‌ను మంగళవారం జిల్లా ఎస్పీ మహేష్ బీ గితే ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలు,రికార్డులు పరిశీలించి,పెండింగ్ కేసులపై సమీక్ష నిర్వహించారు.స్టేషన్ పరిధిలో నమోదైన కేసులు, శాంతిభద్రతల పరిస్థితులపై వివరాలు సేకరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,ప్రజలకు మరింత చేరువగా పోలీసులు వ్యవహరించాలని సూచించారు. ప్రజా సమస్యలపై వెంటనే స్పందించి,బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
అలాగే విలేజ్ పోలీస్ అధికారులు తమకు కేటాయించిన గ్రామాల్లో తరచుగా పర్యటిస్తూ ప్రజలతో సంబంధాలు మెరుగుపరుచుకోవాలని, గ్రామస్థాయిలో సమాచార వ్యవస్థను పటిష్టం చేయాలని సూచించారు. పెట్రోలింగ్ సమయంలో రౌడీ షీటర్లను పరిశీలించడంతో పాటు, ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో క్రమశిక్షణ, బాధ్యతాయుత ధోరణి పాటించాలని సూచించిన ఎస్పీ,ఎవరికైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.
ఈ తనిఖీలో ఎస్పీ వెంట సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సబ్ ఇన్స్పెక్టర్ అనిల్,స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హత గల కార్యకర్తకే జిల్లా అధ్యక్ష పదవి-అంజలి నింబాల్కర్



కూకట్ పల్లి(ప్రశ్న న్యూస్) పార్టీ పట్ల అంకిత భావం ప్రజాసేవా దృక్పథం ప్రజాదరణ ఉన్న వ్యక్తి అన్ని రకాల అర్హతలు గల కార్యకర్తల అభిప్రాయ సేకరణ అనంతరమే జిల్లా అధ్యక్షుడిని నియమించడం జరుగుతుందని ఏఐసీసీ అబ్జర్వర్ అంజలి నింబాల్కర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ దేశవ్యాప్తంగా జిల్లా అధ్యక్షులు నియామకం ప్రక్రియను ప్రారంభిచింది. తెలంగాణ రాష్ట్రంలోనూ జిల్లా అధ్యక్షుల నియామకం కోసం కసరత్తు మొదలైంది.మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి ఎంపికపై కార్యకర్తల అభిప్రాయ సేకరణ కోసం ఆమె మంగళవారం మూసాపేట కైతలాపూర్ రోడ్ లోని లియో ఫంక్షన్ హాల్ లో కూకట్పల్లి నియోజకవర్గ%శీ% కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండి రమేష్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా అంజలి మాట్లాడుతూ అధికారం, పదవుల కోసం కాక పార్టీ పట్ల నిబద్ధత సీనియారిటీ సిన్సియారిటీ ప్రజల్లో ఆదరణ ఉన్న నాయకులను మాత్రమే పార్టీ తగిన రీతిలో గౌరవిస్తుందని గుర్తిస్తుందన్నారు ఇతర పార్టీల మాదిరి అధిష్టానం ఆదేశాల మేరకు నాయకులను నియామకం కాకుండా కార్యకర్తల అభిప్రాయం మేరకే జిల్లా అధ్యక్షుడు నియామకం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ సూచన మేరకు దేశవ్యాప్తంగా ఇదే తరహాలో జిల్లా, నియోజకవర్గ%శీ%, మండల%శీ%, గ్రామ%శీ%, బూత్ స్థాయి వరకు పార్టీ పదవులను కేటాయించడం జరుగుతుందన్నారు. ఇది కాంగ్రెస్ పార్టీలో ఉన్న ప్రజాస్వామ్యాన్ని సూచిస్తుంది అన్నారు. సమావేశం అనంతరం ఆమె కార్యకర్తలతో వ్యక్తిగతంగా కలిసి అభిప్రాయ సేకరణ చేశారు.మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పదవులు ఉన్నా లేకున్నా ప్రజల కోసం పనిచేస్తూనే ఉంటానన్నారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ ప్రజాధరణ ఉన్నంతకాలం కాంగ్రెస్ పార్టీ నాయకులను ఎవరు ఏమి చేయలేరు అన్నారు తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల అభివృద్ధి సంక్షేమం ధ్యేయంగా పనిచేస్తుందన్నారు సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన రూ 8 లక్షల చెక్కును బాధితుడి ఇంటికి వెళ్లి తను స్వయంగా ఇచ్చానని గుర్తుచేశారు.సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడంలో యువతకు ఉద్యోగాల కల్పనలో విదేశీ పెట్టుబడులు తీసుకురావడంలో తెలంగాణ ప్రభుత్వం భారతదేశానికే దిక్సూచిగా ఉందన్నారు. ఏ నాయకుడూ పైనుంచి ఊడిపడడని ప్రజల నుంచే పుట్టుకొస్తాడన్నారు నాయకులుగా ఎదగాలంటే ప్రజా ప్రజల సమస్యలపై పోరాటం చేయాలని, ప్రజల్లోనే ఉండాలని సూచించారు.గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక్కరికి రేషన్ కార్డు ఇచ్చిన పరిస్థితి లేదన్నారు స్థానిక నాయకులు ప్రభుత్వ స్థలాలను చెరువులను కబ్జాలు చేసి పెద్ద ఎత్తున సొమ్ము చేసుకున్నారని రమేష్ గారు ఈ సందర్భంగా ధ్వజమెత్తారు. సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం బ్లాక్ అధ్యక్షులు పట్లోళ్లనాగిరెడ్డి తూము వేణు టిపిసిసి కార్యదర్శి గాలి బాలాజీ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి కూకట్పల్లి అసెంబ్లీ నియోజకవర్గం మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, తూము వినయ్ కుమార్ , జిహెచ్ఎంసి ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు ,కర్క పెంటయ్య, సంజీవరావు, గంధం రాజు ,డివిజన్ అధ్యక్షులు,డివిజన్ మహిళా అధ్యక్షురాలు ,యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, బిసి ఎస్సీ ఎస్టీ విభాగం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలు అందుతాయి



**- కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు : ల్యాగల దేవయ్య**

**- మాన్వాడ గ్రామంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత**

బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని మాన్వాడ గ్రామంలో మంగళవారం చొప్పదండి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు ల్యాగల దేవయ్య, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఐరెడ్డి రాజలక్ష్మి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ల్యాగల దేవయ్య మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం పాలనలో అర్హులైన లబ్ధిదారులందరికీ సంక్షేమ ఫలాలను అందజేయడం జరుగుతుందని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బత్తిని సంపత్,నాయకులు కర్నే పవన్, మాజీ ఎంపీటీసీ ల్యాగల బాలయ్య, తదితర కాంగ్రెస్ నేతలు,లబ్ధిదారులు,పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
బుధవారం 15 అక్టోబర్2025

## ఘనంగా దువ్వ విజయ్ జన్మదిన వేడుకలు

### సామాజిక సేవల్లో ముందున్న విజయ్ కి వార్డు మిత్రుల అభినందనలు



వేములవాడ (ప్రశ్న న్యూస్)రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ మున్సిపల్ పరిధిలోని 21వ వార్డుకు చెందిన ప్రముఖ వ్యాపార వేత్త దువ్వ విజయ్ జన్మదిన వేడుకలు మంగళవారం స్థానిక వార్డు మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితర ప్రజల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి.
21వ వార్డు ప్రాంతంలోని మిత్రులు విజయ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కేక్ కట్ చేయించి, మిఠాయిలు పంచి,శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారి మిత్రులు మాట్లాడుతూ దువ్వ విజయ్ ఎల్లప్పుడూ వ్యాపారంలోనే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల్లో సైతం ముందుంటారని, ప్రజల సుఖసంతోషాల కోసం తన వంతు కృషి చేస్తూ ఉంటారని ప్రశంసించారు. స్థానిక సమస్యల పరిష్కారంలోనూ, అవసరమైన సమయంలో సహాయ సహకారాలు అందించడంలోనూ ఆయన ఎల్లప్పుడూ ముందుంటారని తెలిపారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో జీవించాలని మిత్రులు ఆకాంక్షించి,జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## కాంగ్రెస్ బలోపేతానికి ఎమ్మెల్యే సత్యనారాయణ దిశానిర్దేశకమైంది

### బోయినిపల్లి సెస్ డైరెక్టర్ : కొట్టెపల్లి సుధాకర్



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)మానకొండూర్ నియోజకవర్గం శాసనసభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ ను మంగళవారం బోయినిపల్లి సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్ మాట్లాడుతూ"మానకొండూర్ నియోజకవర్గం అభివృద్ధికి కవ్వంపల్లి సత్యనారాయణ చేస్తున్న కృషి అభినందనీయమని" అన్నారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కార మార్గాలు చూపుతున్న నాయకుడిగా ఆయనను ప్రశంసించారు.అలాగే, "కార్యకర్తలకు అండగా నిలుస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న సత్యనారాయణ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందనే నమ్మకం ఉందని" సుధాకర్ పేర్కొన్నారు.అలాగే బోయినిపల్లి మండల అభివృద్ధి కార్యక్రమాలపై ఎమ్మెల్యేకు వివరాలు తెలియజేసి, భవిష్యత్‌లో మండలానికి మరిన్ని అభివృద్ధి పథకాలు అందించాలంటూ కోరినట్లు తెలిపారు.

## కుషాయిగూడ పోలీస్ స్టేషన్లో ఘనంగా వీడ్కోలు



కుషాయిగూడ (ప్రశ్నన్యూస్) కుషాయిగూడ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న భూములు ఏఎస్ఐ, కరుణాకర్ హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్స్ నరసింహ, నిరంజన్ బదిలీ అయ్యారు. శుక్రవారం కుషాయిగూడ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన సమావేశంలో బదిలీపై వెళ్లిన వారికి పోలీస్ స్టేషన్ స్టాఫ్ ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా క్రైమ్ ఇన్ స్పెక్టర్ జి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్టేషన్లో వారు పనిచేసిన సేవలను కొనియాడారు. వారిని ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐలు సుధాకర్ రెడ్డి, వెంకన్న, సునీల్ రెడ్డి, సతీష్, విజయ్, ఏఎస్ఐ లు అశోక్ రెడ్డి , గోపాల్ ,సుబ్బారావు, స్టేషన్ సిబ్బంది శ్రీనివాస్,రంగన్న, ప్రణీత్, శివకృష్ణ, పోలీస్ స్టేషన్ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లా

# కాంగ్రెస్ అధ్యక్ష పదవికి కూస రవీందర్ దరఖాస్తు





**- గత 20 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీకి అంకిత భావంతో పని చేస్తున్నా**

**- నా సేవలను గుర్తించి జిల్లా అధ్యక్ష పదవి కేటాయించాలి**

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు : కూస రవీందర్**

బోయినిపల్లి / గంగాధర (ప్రశ్న న్యూస్)ఏఐసీసీ పిలుపు మేరకు జరుగుతున్న "సంఘటన్ సృజన్ అభియాన్" కార్యక్రమం కింద కాంగ్రెస్ పార్టీ పునర్నిర్మాణ ప్రక్రియ వేగవంతమవుతోంది. ఈ నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ సీనియర్ నేత కూస రవీందర్ మంగళవారం గంగాధరలో ఏఐసీసీ అబ్జర్వర్ శ్రీనివాస్ విమన్నేకు దరఖాస్తు సమర్పించారు.ఈ సందర్భంగా కూస రవీందర్ మాట్లాడుతూ "గత 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో పనిచేస్తున్నాను. 1996 నుండి 2001 వరకు కొదురుపాక పిఎసిఎస్ డైరెక్టర్‌గా, 2006 నుండి 2011 వరకు నా సతీమణి కూస పద్మ కొదురుపాక ఎంపీటీసీగా, 2013 నుండి 2018 వరకు నేను సర్పంచ్‌గా, 2014 నుండి 2018 వరకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, 2018 నుండి 2022 వరకు జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా, 2022 నుండి ఇప్పటివరకు బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నాను" అన్నారు.
అలాగే ఆయన పేర్కొంటూ, "రాజన్న సిరిసిల్ల జిల్లాలో మిడ్ మానేరు నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేశాం. వంటావార్పులు చేపట్టాం, ఆమరణ నిరాహార దీక్షలు చేశాం. నీలోజిపల్లి నుండి సిరిసిల్ల వరకు పదివేల మందితో భారీ పాదయాత్ర నిర్వహించాం. నిర్వాసితుల హక్కుల కోసం ఎన్నో ఉద్యమాలు నడిపాం. ఈ అనుభవం దృష్ట్యా నా సేవలను గుర్తించి,జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవి అప్పగించాలని కోరుతున్నాను" అని అన్నారు.

# అధునాతన బ్రాంకో స్కోపిక్

# క్రయో - అడిషన్ టెక్నిక్ విధానంలో ఊపిరితిత్తుల చికిత్స

**పనితీరు ఆగిపోయిన ఊపిరితిత్తుల సంక్లిష్ట కేసులో విజయవంతంగా చికిత్స అందించిన హైటెక్ సిటీ యశోద హాస్పిటల్స్**



కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) భద్రాద్రి జిల్లా నివాసి శ్యామల రేణుక అనే 54 ఏళ్ల పేసెంట్ కు హెమోస్టిసిస్ తో ఎడమ ఊపిరితిత్తుల పనితీరు ఆగిపోయిన నేపథ్యంలో అరుదైన - సంక్లిష్టమైన కేసును హైటెక్ సిటీలోని యశోద హాస్పిటల్స్ విజయవంతంగా చికిత్స అందించింది. దీనికి సంబంధించిన వివరాలను కొత్తగూడెం శ్రీ కృష్ణ ఇన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హైటెక్ సిటీ యశోద హాస్పిటల్స్ బృందం తెలిపారు. ఈ సందర్భంగా ఇంటర్వెన్షనల్ పల్మోనాలజీ %ఆ% స్లీప్ మెడిసిన్ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ కిషన్ శ్రీకాంత్ జువ్వా మాట్లాడుతు పేషెంట్కు తీవ్రమైన జ్వరం, శ్వాస ఆడకపోవడం, కఫంతో దగ్గు పది రోజులకు పైగా హెమోస్టిన్స్ సమస్య ఉన్నాయని తమ ఆసుపత్రిలో చేరిన తర్వాత, ఛాతీ ఎక్స్-రే, అల్ట్రాసౌండ్ మరియు సీటి థొరాసిక్ యాంజియోగ్రఫీతో సహా వివరణాత్మక వైద్య పరీక్షలు తేలికపాటి చేయగా ప్లూరల్ మరియు పెరికార్డియల్ ఎఫ్యూషన్తో ఎడను ఊపిరితిత్తులు పూర్తిగా పనితీరు ఆగిపోయి, దీర్ఘకాలిక వ్యాధుల వలన రక్తహీనత మరియు తీవ్రమైన మూత్రపిండాల గాయం వలన పేపేంట్ పరిస్థితి మరింత క్లిష్టంగా మారినట్టు గుర్తించామని, డాక్టర్ శ్రీకాంత్ జువ్వా మరియు అతని బృందం క్రయో అడెషన్ టెక్నాలజీని ఉపయోగించి చికిత్సా బ్రోంకోస్కోపీని నిర్వహించి, ట్రాకియోబ్రోన్నియల్ ట్రీను అడ్డుకునే పెద్ద గడ్డలు మరియు స్రావాలను తొలగించి, ఊపిరితిత్తులు విజయవంతంగా తిరిగి విస్తరించడానికి వీలు కల్పించారన్నారు. ఈ ప్రక్రియ తర్వాత, పీపెంట్ కు యాంటీబయాటిక్స్, ఛాతీ ఫిజియోథెరపీ మరియు ప్రోత్సాహక స్పిరోమెట్రీతో చికిత్స అందించారు. ఆమెకు గణనీయమైన మెరుగుదల కనిపించింది. మరియు స్థిరమైన స్థితిలో డిశ్చార్జ్ చేసినట్టు తెలిపారు. "ఈ కేసు సంక్లిష్టమైన వాయుమార్గ అడ్డంకులను నిర్వహించడంలో ప్రారంభ రోగ నిర్ధారణ మరియు అదునాతన బ్రోంకోస్కోపిక్ పద్ధతుల యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుంది. క్రయో-అడిషన్ వంటి ఆధునిక ఇంటర్వెన్షనల్ పల్మోనాలజీ సాధనాలతో, ఓపెన్ సర్జరీ అవసరం లేకుండానే మనం ఊపిరితిత్తుల పనితీరును సురక్షితంగా మరియు సమర్ధవంతంగా పునరుద్ధరించగలము, "అని హైటెక్ సిటీ యశోద హాస్పిటల్స్ లోని కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ పల్మోనాలజిస్ట్ డాక్టర్ కిషన్ శ్రీకాంత్ జువ్వా అన్నారు. రేణుక పూర్తిగా కోలుకునేలా పల్మోనాలజీ మరియు కార్డియాలజీ విభాగాలతో తదుపరి సంరక్షణను కొనసాగిస్తారు.

**యశోద హాస్పిటల్స్ గురించి**

గత 30 సంవత్సరాలుగా హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్స్ ప్రపంచ స్థాయి ప్రమాణాలతో 4 బ్రాంచ్ లు (సికింద్రాబాద్, సోమాజిగూడ మరియు మలకపేట్, హైటెక్ సిటీ) 4 వేల పడకలు కలిగి ఉన్న అతిపెద్ద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, వైద్య అవసరాలకు అనుగుణంగా అనుభవంతులైన వైద్యులచే, అధునాతన సాంకేతికతలతో ఇప్పుడు అందరికీ చేరువలో కార్పొరేట్ వైద్య సేవలు. చురుకైన నాయకత్వం మరియు బలమైన నిర్వహణ వైద్య చికిత్సలో అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలను అందించే అత్యుత్తమ కేంద్రంగా యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ అభివృద్ధి చెందింది. పేషంట్ అవసరాలకు అనుగుణంగా అనునిత్యం మార్గనిర్దేశం చేయబడుతుంది అరుదైన మరియు సంక్లిష్టమైన విధానాలకు కూడా సంపూర్ణ మిళిత విప్లవాత్మక సాంకేతికత ద్వారా చికిత్సలను అందిస్తుంది. యశోద గ్రూప్ మెడిసిన్ మరియు సర్జరీకి సంబంధించిన ప్రతి స్పెషాలిటీ మరియు సబ్ స్పెషాలిటీలో అదునాతన రోగనిర్ధారణ మరియు చికిత్సా సంరక్షణను అందించడం ద్వారా వైద్య నైపుణ్యం మరియు అధునాతన విధానాలను నిర్వహిస్తుంది. భారతదేశంలోనే అతిపెద్ద వైద్య సదుపాయాలలో ఒకటిగా భావిస్తున్న తెలంగాణలోని హైదరాబాద్లో 4000 పడకల సామర్థ్యంతో 20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి ఉంది. సరసమైన ఖర్చులతో యశోద హాస్పిటల్స్ ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తుంది.

# నాగారంలో 100 గజాల ప్రభుత్వ స్థలం కబ్జా


**- కోటి రూపాయల ప్రభుత్వ భూమి కబ్జా పట్టించుకోని రెవెన్యూ అధికారులు**

**- 100 గజాల ప్రభుత్వం స్థలం కబ్జా చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికారులు**

**- ప్రభుత్వ భూమిని కాపాడవలసిన హైడ్రా నిర్లక్ష్యం ఎందుకు శ్రీనాథ్ గౌడ్**

**- భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోవడంలో బాధ్యతారాహిత్యంలో అధికారులు**













నాగారం(ప్రశ్న న్యూస్) ప్రభుత్వ స్థలాలను కాపాడాలంటే అధికారులకు దుఃఖం వస్తుంది. తీసుకున్న లంచాలు ఎక్కడ పోతాయో అన్న బాధ తప్ప ప్రభుత్వ ఆస్తులను కాపాడాలన్న చిత్తశుద్ధి అధికారులకు ఏమాత్రం లేకపోవడం తో ప్రభుత్వ స్థలాలు పూర్తిగా కనుమరుగవుతున్నాయి. నాగారం మున్సిపల్ పరిధిలోని సర్వే నంబర్ 354 లో గల 100 గజాల ప్రభుత్వ స్థలం భూ కబ్జాకు గురి కావడంతో ఫిర్యాదు దారుడు మున్సిపల్, రెవెన్యూ కు పలుసార్లు ఫిర్యాదు చేసిన చర్యలు శూన్యం అంటూ కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీనాథ్ గౌడ్ ఆరోపించారు. నాగారం మున్సిపల్ పరిధిలోని సర్వే నంబర్ 354లో గల 100 గజాల ప్రభుత్వ స్థలం భూ కబ్జాకు గురి కావడంతో అధికారులు రెవిన్యూ, మున్సిపల్, హైడ్రా అధికారులకు ఫిర్యాదు ఇచ్చిన పూర్తి స్థాయి చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హైడ్రా అధికారులు చర్యలు పూర్తి స్థాయిలో తీసుకోవడం లేదంటూ ఫిర్యాదులు చేసిన అంతంత మాత్రమే చర్యలు తీసుకుంటున్నారని స్థానిక మున్సిపల్ అధికారులు నిమ్మకి నీలెక్కనట్టు వ్యవహరిస్తున్నారని ప్రభుత్వ స్థలమని మండల్ సర్వేరు రిపోర్టు ఇచ్చిన, చర్యలు తీసుకోవడంలో అధికారులు భారీగా లజ్జాలు తీసుకొని మౌనం గా ఉంటూరని మండిపడ్డారు. ప్రభుత్వ పెద్దలు ప్రభుత్వం భూమిని కాపాడాలని అధికారులకు ఎన్ని హెచ్చరికలు చేసినా అధికారులు మాత్రం లంచాలు తీసుకొని చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఈ నిర్లక్ష్యం వలన కోట్లాది రూపాయల ప్రభుత్వ స్థలం అక్రమ కబ్జాదారులు కబ్జాలకు పాల్పడుతున్నారని వీటిపై విజిలెన్స్ అధికారులు హైడ్రా అధికారులు చర్యలు తీసుకొని కోట్లాది రూపాయల ప్రభుత్వ స్థలమును కాపాడాలని దీనిపై జిల్లా కలెక్టర్ దృష్టి సాధించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. హైడ్రా అధికారులు కూడా లంచాలకు అమ్ముడుపోతున్నారా.? అందుకోసమే చర్యలు తీసుకోవడం లేదా అంటూ ప్రశ్నించారు. ప్రభుత్వ భూమిని వంద గజాలు రెవిన్యూ మున్సిపల్ హైడ్రా అధికారులు సంయుక్తంగా చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని కాపాడాలని ఆయన ఉన్నతాధికారులను కోరారు.

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267
తెలుగు దినపత్రిక
బుధవారం 15 అక్టోబర్2025

# ఎన్టీఆర్‌కి జోడీగా 'సాహో' బ్యూటీ

యంగ్ టైగర్ ఎన్టీఆర్ ప్రస్తుతం కొరటాల శివ దర్శకత్వంలో సినిమాను చేస్తున్న విషయం తెల్సిందే. ఈ సినిమా లో ఎన్టీఆర్ కి జోడీగా జాన్వీ కపూర్ నటిస్తోంది. ఎన్టీఆర్ తదుపరి సినిమా లో కూడా బాలీవుడ్ హాట్ బ్యూటీని ఎంపిక చేయబోతున్నారు అనే వార్తలు జోరుగా వినిపిస్తున్నాయి.

ఆ మధ్య కేజీఎఫ్ దర్శకుడు ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఎన్టీఆర్ హీరోగా నటించబోతున్న సినిమా లో దీపికా పదుకునే హీరోయిన్ గా నటించబోతున్నట్లు ప్రచారం జరిగింది. ఆమె డేట్లు మరియు ఇతర విషయాల కారణంగా ఆమె నటించడం సాధ్యం కావడం లేదట. అందుకే సాహో బ్యూటీ శ్రద్ధా కపూర్ ను ఎంపిక చేసేందుకు నిర్ణయం తీసుకున్నారట.ఇప్పటి వర కు స్క్రిప్ట్ వర్క్ పూర్తి కాలేదు.. షూటింగ్ ఎప్పుడు ప్రారంభం అనే విషయంలో కూడా స్పష్టత లేదు. కనుక హీరోయిన్ ఎంపిక విషయమై ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు కానీ తన స్క్రిప్ట్ కి శ్రద్ధా కపూర్ అయితే సెట్ అన్నట్లుగా దర్శకుడు మరియు ఇతర యూనిట్ సభ్యులు భావిస్తున్నట్లు తెలుస్తోంది.

ప్రస్తుతం సలార్ సినిమా మేకింగ్ తో బిజీగా ఉన్న దర్శకుడు ప్రశాంత్ నీల్ తదుపరి సినిమా ను ఎన్టీఆర్ తో చేయబోతున్నాడు. ప్రస్తుతానికి ఆ సినిమాకు సంబంధించి ఎలాంటి చర్చ అధికారికంగా జరగలేదు. కానీ ఇలాంటి పుకార్లు చాలానే షికారు చేస్తున్నాయి. ఎన్టీఆర్.. ప్రశాంత్ నీల్ కాంబోలో సినిమా హీరోయిన్ విషయమై అధికారిక క్లారిటీ రావాలి అంటే షూటింగ్ ప్రారంభం అయ్యే వరకు వెయిట్ చేయాల్సిందే.





# నడుము నాభి అందాలను భలే చూపించిందే



టాలీవుడ్ తో పాటు బాలీవుడ్ లో కూడా స్టార్ హీరోయిన్ గా గుర్తింపు దక్కించుకుని తనకంటూ ప్రత్యేక ఇమేజ్ ను సొంతం చేసుకున్న ముద్దుగుమ్మ రకుల్ ప్రీత్ సింగ్. ఈ అమ్మడు ఒకానొక సమయంలో టాలీవుడ్ లో స్టార్ హీరోల కు సైతం డేట్లు ఇవ్వలేనంత బిజీగా ఉండేది. కానీ ప్రస్తుతం మాత్రం తెలుగు లో ఆఫర్లు లేవనే చెప్పాలి.బాలీవుడ్ లో రెండేళ్ల పాటు వరుసగా సినిమాలు చేస్తూ రెండు మూడు నెలలకు ఒక సినిమా చొప్పున ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చిన ఈ అమ్మడు ఈమధ్య కాలంలో అక్కడ కూడా ఆఫర్లు దక్కించుకోలేక పోతుంది. నటిగా ఆఫర్లు వచ్చినా రాకున్నా కూడా అందాల ఆరబోత విషయంలో మాత్రం ఈ అమ్మడు తన తర్వాత ఎవరైనా అన్నట్లుగా అందాల విందు చేస్తుంది.తాజాగా ఈ అమ్మడు ఒక అవార్డు వేడుకలో పాల్గొన్న సందర్భంగా ఇలా విభిన్నమైన కాస్ట్యూమ్స్ లో కనిపించి కన్నుల విందు చేసింది. మొత్తం బాడీ మొత్తం కవర్ చేసి నడుము మరియు నాభి అందాన్ని ఎక్స్ పోజ్ చేస్తూ ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ఈ స్థాయి అందాల ఆరబోత కేవలం ఈ అమ్మడికే సాధ్యం అంటూ అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. అందాన్ని చూపించడం ఎవరికైనా సాధ్యమే.. కానీ రకుల్ మాదిరిగా విభిన్నంగా చూపించడం మాత్రం ఈమెకే చెల్లుతుంది. ఆకట్టుకునే ఫిజిక్ ఈమె సొంతం అనడంలో సందేహం లేదు. హీరోయిన్ గా మళ్లీ బిజీ అయ్యేందుకు ఈ అమ్మడు సాధ్యం అయినంత ఎక్కువ అందాలను చూపిస్తూ ఉంది.


# అడవిలో అప్సరసలా అందాల మీనాక్షి

టాలీవుడ్ లో ఇచ్చట వాహనములు నిలపరాదు మూవీతో టాలీవుడ్ లోకి హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. మిస్ ఇండియా పోటీలలో రాణించిన ఈ బ్యూటీ తర్వాత మోడలింగ్ లోకి అడుగుపెట్టింది. ఇక తెలుగు సినిమాల ద్వారానే నటిగా కెరియర్ స్టార్ట్ చేసింది. మొదటి సినిమా ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేదు. అయిన కూడా రెండో సినిమా రవితేజతో ఖిలాడీ మూవీలో చేసింది.అయితే ఈ మూవీ కూడా డిజాస్టర్ అయ్యింది. ఇక మూడో సినిమా అడవి శేష్ కి జోడీగా హిట్ 2లో నటించింది. ఈ మూవీ బ్లాక్ బస్టర్ హిట్ అయ్యింది. ఈ మూవీలో మీనాక్షి చౌదరి క్యారెక్టర్ కి మంచి గుర్తింపు వచ్చింది. ప్రస్తుతం తెలుగులో మరికొన్ని సినిమాలు మీనాక్షి లీడ్ గా చర్చల దశలో ఉన్నాయనే మాట వినిపిస్తోంది.తాజాగా ఈ అమ్మడు విశ్వక్ సేన్ కి జోడీగా ఒక సినిమాకి సైన్ చేసింది. రవితేజ అనే కొత్త దర్శకుడు ఈ మూవీతో పరిచయం అవుతున్నాడు. ఈ సినిమా షూటింగ్ త్వరలో ప్రారంభం అవ్వనుంది. ఇదిలా ఉంటే మీనాక్షి చౌదరి యాక్టర్ గానే అందరికి పరిచయం ఉన్నా కూడా ఆమె నేచర్ లవర్. అప్పుడప్పుడు ప్రకృతిలో అందాలని ఆశ్వాదిస్తూ ఆమె ఫోటోలని పంచుకుంటూరు.తాజాగా అలాంటి ఫోటోలని ఇన్స్టాగ్రామ్ లో షేర్ చేశారు. ఫారెస్ట్ లో ఫ్రెండ్స్ తో కలిసి ప్రకృతిని ఆశ్వాదిస్తూ దిగిన ఫోటోలని ఇన్స్టాలో పంచుకున్నారు. ఈ ఫోటోలు ఇప్పుడు వైరల్ గా మారుతున్నాయి. దాంతో పాటు ఇందులో బ్లాక్ కలర్ స్విమ్ షూట్ లో చిన్న నీటి కుంటలో ఈ అమ్మడు జలకాలు ఆడినట్లు ఫోటోలని పంచుకున్నారు. ఈ స్విమ్ షూట్ లో థైస్ అందాలు చూపిస్తూ మీనాక్షి ఇట్టే ఆకర్షిస్తూ ఉండటం విశేషం.

అందాల భామల గ్లామర్ షోకి ఇన్స్టాగ్రామ్ మంచి వేదిక అని చెప్పాలి చాలా మంది ముద్దుగుమ్మలు సోషల్ మీడియాలో ఎక్కువగా ఫ్యాన్ ఫాలోయింగ్ పెంచుకోవడానికి ఇన్స్టాగ్రామ్ వేదికగా మార్చుకుంటూరు.అలాగే వారికి సంబందించిన రెగ్యులర్ అప్డేట్స్ కూడా పంచుకొని ప్రేక్షకులకి మరింత చేరువ అవుతారు. కేవలం గ్లామర్ షో పరంగానే కాకుండా ఇన్స్టా ఇప్పుడు సెలబ్రిటీల ఇష్టాలని పంచుకునే వేదికగా ఉంటుందని చెప్పాలి.



# సేతుపతి నుంచి చాలా నేర్చుకున్నానన్న కింగ్ ఖాన్



కొన్ని వరుస పరాజయాల తర్వాత కింగ్ ఖాన్ షారూఖ్ నాలుగేళ్ల పాటు సుదీర్ఘ విరామం తీసుకున్నాడు. అది అతడికి పరీక్షా సమయం. అయినా ఎంతో ఓపిగ్గా ఉన్నాడు. 2023లో పఠాన్ లాంటి బ్లాక్ బస్టర్ విజయాన్ని అందించాడు. తదుపరి అతడు అట్లీ దర్శకత్వంలో జవాన్ చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. అన్నీ అనుకూలిస్తే ఈ జూన్ నాటికే విడుదల కావాల్సి ఉంది. కానీ ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 7 కి వాయిదా వేస్తున్నట్టు కథనాలొచ్చాయి. అయితే కింగ్ ఖాన్ షారూఖ్ అభిమానులు దీనిపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. జవాన్ రిలీజ్ వాయిదా నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నారు. బాద్ షా అలా చేసి ఉండకూడదని సామాజిక మాధ్యమాల్లో వ్యాఖ్యానిస్తున్నారు. తాజాగా కింగ్ ఖాన్ తన అభిమానులను సముదాయిస్తూ ఓపిక పట్టాలని కోరాడు. "విలువైనది తయారు చేయడానికి సమయం పడుతుంది. ఓపిక చాలా అవసరమని ట్విట్టర్ లో చ%ూంసొ=ఖ% సెషన్ లో వ్యాఖ్యానించారు. సూపర్ స్టార్ షారూఖ్ మాట్లాడుతూ "ఈ ప్రాజెక్ట్ పై అవిశ్రాంతంగా పనిచేస్తున్న బృందం ఇప్పుడు సినిమాను సులభంగా పూర్తి చేయగలదని భావిస్తున్నాను. వాయిదా నిర్ణయంతో తాను ఉపశమనం పొందా"నని చెప్పాడు. ప్రేక్షకులకు విలువైన సమయాన్ని వృథా చేయకుండా మంచి సినిమాని అందించడానికి ఈ సమయం సహనం అవసరం అని అన్నారు. జవాన్ విడుదల తేదీని సెప్టెంబర్ 7కి వాయిదా వేయడానికి కారణాలను తెలిపారు. ఈ చిత్రాన్ని షారూఖ్ కి చెందిన రెడ్ చిల్లీస్ ఎంటర్ టైన్ మెంట్ నిర్మిస్తోంది. అట్లీ దర్శకత్వంలో గౌరీ ఖాన్ నిర్మించిన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ హిట్ 'పఠాన్' తర్వాత షారూఖ్ నుంచి వస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీగా ప్రచారంలో ఉంది. అదే క్రమంలో అంచనాలను అందుకోవడానికి ఖాన్ చేయని ప్రయత్నం లేదు. ఈ సినిమాకి అవసరమైన తుది మెరుగులు దిద్దే క్రమంలోనే రిలీజ్ ని వాయిదా వేసారు. ఈ చిత్రంలో విజయ్ సేతుపతి- నయనతార కీలక పాత్రలను పోషిస్తున్నారు. 'జవాన్' ముందుగా జూన్ 2న విడుదల కావాల్సి ఉన్నా కానీ సెప్టెంబర్ నాటికి వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. "ప్రతి ఒక్కరూ విరామం లేకుండా పని చేస్తున్నారు. అందుకే వాయిదా వేసాం. కాబట్టి అందరూ ఇప్పుడు తమ పనిని మరింత సులభంగా చేయగలరని ఆలోచించాక కొంచెం ఉపశమనం కలిగింది" అని %ూ=ఖ% చెప్పారు. జవాన్ %ఎఖీశ% ఆధారిత చిత్రం. దీనికోసం భారీ పెట్టుబడి పెట్టడం ముఖ్యమా? అని ఒక నెటిజన్ ప్రశ్నించగా.. ప్రేక్షకుల డబ్బు వారి విలువైన సమయానికి తగిన సినిమాని అందించాలని తాను నమ్ముతున్నానని షారుక్ చెప్పాడు. ప్రేక్షకుల సమయం డబ్బు విలువైనవని భావించి మేమంతా సినిమాలు రూపొందిస్తామని మీరంతా నమ్మాలి! అని ఖాన్ వ్యాఖ్యానించారు.ఒక పాత్రను ఎంపిక చేసుకునే ప్రక్రియ గురించి సూపర్ స్టార్ మాట్లాడుతూ ఇది పూర్తిగా 'ఆధ్యాత్మికం' అని నర్మగర్భంగా వ్యాఖ్యానించారు. నన్ను కొత్తగా చూపించడానికి అద్భుతమైన విజువల్స్ సృష్టించడానికి ప్రయత్నిస్తున్న వారికి ధన్యవాదాలు" అని తన దర్శకులను సమర్థించారు. జవాన్ తన కెరీర్ లోనే ఒక కొత్త తరహా చిత్రమని షారూఖ్ అన్నారు. అట్లీ తెరకెక్కించిన తేరి- మెర్సల్ సినిమాలు తనకు నచ్చాయని షారూఖ్ తెలిపారు. 'జవాన్'లో తీవ్రమైన సంఘర్షణతో పాటు సరదా సన్నివేశాలు రక్తి కట్టిస్తాయని కూడా ఖాన్ చెప్పాడు. అట్లీ ప్రత్యేకత గురించి మాట్లాడుతూ.. వివాహం ఎమోషన్ అనే రెండు విషయాలను తెరపై అందంగా తీయడానికి ప్రయత్నించాడని కూడా ఖాన్ ప్రశంసించాడు. విజయ్ -నయన్ సహా అందరితో షూట్ చేయడం చాలా హడావిడిగా అంతే సరదాగా సాగిపోయిందని షారూఖ్ తెలిపారు. తన సహనటులను ప్రశంసిస్తూ 96-సూపర్ డీలక్స్-విక్రమ్ వేద-మాస్టర్ వంటి చిత్రాలతో పాపులరైన సేతుపతి నుండి తాను చాలా నేర్చుకున్నానని షారూఖ్ వ్యాఖ్యానించడం ఆసక్తికరం. అతను(సేతుపతి) చాలా వినయపూర్వకమైన వ్యక్తి.. తెలివైన నటుడు! అని ప్రశంసించారు. నయనతారతో కలిసి నటించడం ఆనందంగా ఉందని నటుడు తెలిపారు. నయన్ చాలా స్వీట్ పర్సనాలిటీ.. ఎంతో మనోహరమైనది. తనతో కలిసి పని చేయడం అద్భుతంగా ఉంది.. అని అన్నారు. జవాన్ చిత్రానికి సంగీతం అనిరుధ్ రవిచందర్ అందించారు.

# అందాల 'నిధి' చూడటానికి రెండు కళ్లు సరిపోవేమో..!

అక్కినేని హీరో మజ్నూ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది అందాల నిధి అగర్వాల్. నిజంగానే పేరుకి తగినట్లు అందాలన్నీ నిధిలా పోగు చేసినట్లు ఉంటుంది. తెలుగులో అడుగుపెట్టిన మొదటి సినిమాలోనే తన అందాలను ఆరబోయడంలో ఆమె ఎక్కడా వెనకాడలేదు. అంతే ఆమె సొగసుకు కుర్రకారు కూడా దాసోహం అన్నారు. కానీ ఆ సినిమా ఆశించిన ఫలితం రాకపోవడంతో కాస్త వెనకపడింది.

ఆ తర్వాత ఇస్మార్ట్ శంకర్ లో విశ్వరూపం చూపించేసింది. నటనతో పాటు గ్లామర్ ని కూడా ఒలకబోసి మెస్మరైజ్ చేసింది. అది సూపర్ హిట్ అయినప్పటికీ తెలుగులో పాపకు పెద్దగా ఛాన్సులు రాలేదు. కానీ ఇతర భాషల్లో సినిమాలు చేస్తూనే ఉంది. ఆ బామ టాలీవుడ్ లో సినిమాలు చేయకపోయినా ఏదో ఒక రూపంలో వార్తల్లో నిలుస్తూనే ఉంది.

ఇటీవల ఆమె ఇంట్లో ప్రముఖ జోతిష్యుడు వేణుస్వామి పూజలు చేయడం హాట్ టాపిక్ గా మారింది. తన కెరీర్ కోసమే ఆమె ఈ పూజలు చేయించుకున్నట్లు వార్తలు వచ్చాయి. కానీ ఈ బ్యూటీ మాత్రం ఆ విషయంపై కొంచెం కూడా స్పందించలేదు.

అంతేకాదు ఆ తర్వాత మిళ స్టార్ హీరో ఉదయ నిధి స్టాలిన్ తో ఆమె పీకల్లోతూ ప్రేమలో ఉన్నారని కొంతకాలం వార్తలు వచ్చాయి. అంతకముందు శింభుతో పెళ్లిదాకా వెళ్లిందంటూ వార్తలు వచ్చాయి. ఆ వార్తల్లో వేటిపైనా ఆమె స్పందించలేదు అలా అని ఖండించలేదు.

ఈ విషయాలన్నీ పక్కన పెడితే నిధి ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో తన ఫోటోలతో విస్ఫోటనం చేస్తూ ఉంటుంది. తన కొత్త కొత్త ఫోటో షూట్స్ ని షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా తెల్లని దుస్తులు ఆమె షేర్ చేసిన ఫోటోలకు కుర్రాళ్లకు హార్ట్ ఎటాక్ వచ్చేలా ఉంది.

పాలరాతి శిల్పంగా తెల్లని దుస్తుల్లో మెరిసిపోతోంది. బెడ్ పై ఓ శిల్పంలా కూర్చొని ఫోజులు ఇచ్చింది. వైట్ కలర్ డ్రెస్ కి మ్యాచింగ్ ఇయర్ రింగ్స్ డ్రెస్ కి తగినట్లుగా చెప్పులు ధరించింది. ఆ ఫోటోలు ఇప్పుడు తెగ ఆకట్టుకుంటున్నాయి. ఆ ఫోటోలో ఆమె క్లీవేజ్ అందాలను ఎరగా వేస్తూ కొంటెగా చూస్తోంది. దీంతో కుర్రాళ్లు పిచ్చెక్కిపోతున్నారు. ఈ అందాలను చూడటానికి రెండు కళ్లు సరిపోవు అంటూ కామెంట్స్ చేస్తున్నారు. మీరు కూడా ఆ ఫోటోలపై ఓ లుక్కేయండి.



PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267 తెలుగు దినపత్రిక
బుధవారం 15 అక్టోబర్2025

# భుజబలం కాపాడుకుందాం..!

# నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులు తప్పవు..!!

**మనకు అండగా నిలిచే వ్యక్తిని 'కుడి భుజం' అంటాం. అంగబలానికి, అర్ధబలానికి భుజబలం తోడైతే తిరుగేలేదని చెబుతాం. భుజం భుజం కలిపి.. అంటూ సమైక్యతను చాటుతాం. ఈ పద ప్రయోగాలు భుజానికి ఉన్న ప్రాధాన్యాన్ని తెలియజేస్తాయి. భుజం ఆరోగ్యంగా ఉన్నప్పుడే.. శరీరంలో చురుకైన కదలికలు ఉంటాయి. చిన్నాపెద్దా పనులు స్వతంత్రంగా చేసుకోగలం. కానీ చాలామంది భుజానికి సంబంధించిన సమస్యలను నిర్లక్ష్యం చేస్తుంటారు. దీనివల్ల భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులు తప్పవని హెచ్చరిస్తున్నారు నిపుణులు. మనిషి తన పనులు తాను చేసుకోవాలన్నా.. ఉపాధి మార్గాలు వెతుక్కోవాలన్నా కాళ్లూ చేతులూ పనిచేయాలి. ఆ రెండు వ్యవస్థలూ సక్రమంగా ఉంటేనే మనుగడ. మారుతున్న జీవన శైలి, ఆహారపు అలవాట్లు, వాతావరణ కాలుష్యం తదితర కారణాల వల్ల చిన్న వయసులోనే కీళ్లనొప్పుల బారిన పడుతున్నారు చాలామంది. ప్రత్యేకించి మోకాళ్ల నొప్పి, భుజం నొప్పితో బాధపడేవారి సంఖ్య మరింత పెరుగుతున్నది.**

మోకాళ్ల నొప్పి వయోధికులలో ఎక్కువగా కనిపిస్తుండగా, భుజానికి సంబంధించిన సమస్యలు మాత్రం అన్ని వయసుల వారినీ ఇబ్బంది పెడుతున్నాయి. అదనంగా.. పోషక విలువల లోపాలు, ప్రమాదాల్లో తీవ్ర గాయాలు కూడా భుజాలను శక్తిహీనం చేస్తున్నాయి.

### ప్రధాన సమస్యలు ఇవే..

చాలామంది భుజాల సమస్యలను ప్రారంభ దశలో పెద్దగా పట్టించుకోరు. కానీ ఓ దశకు వచ్చేసరికి.. ఓ మోస్తరు వస్తువులను కూడా పైకి లేపలేకపోతారు. చిన్నచిన్న పనులు కూడా చేసుకోలేకపోతారు. ప్రధానంగా నాలుగు రకాల రుగ్మతలు మనల్ని ఇబ్బందిపెడతాయి. అవి..

### ఫ్రోజెన్ షోల్డర్

ఈ సమస్య ప్రధానంగా మధుమేహ రోగుల్లో కనిపిస్తుంది. ఇతరులకూ రావచ్చు. కారణం ఏమైతేనేం, భుజం కీలు చుట్టూ ఉండే 'క్యాప్సుల్' పొర బిగుసుకుపోవడం వల్ల ఫ్రోజెన్ షోల్డర్ సమస్య తలెత్తుతుంది. ఈ ఇబ్బంది 40-60 ఏండ్ల వారిలో అధికం. ప్రమాదకరం కాకపోయినా, దీర్ఘకాలం బాధపెడుతుంది.

#### లక్షణాలు

భుజం బిగుసుకుపోవడం.
కదలికలు తగ్గిపోవడం.
నిద్రలో తీవ్రమైన భుజం నొప్పి.
బట్టలు వేసుకుంటున్నప్పుడు ఇబ్బంది.
చేతులు కదిలించలేని పరిస్థితి.
స్నానంలో వీపు రుద్దుకోలేకపోవడం.

నిర్ధారణ పద్ధతి

ఎక్స్‌రే ద్వారా గుర్తించలేం. రోగి లక్షణాలను బట్టి ఎంఆర్ఐ ద్వారా నిర్ధారించే వీలుంది.

#### చికిత్సా విధానం

ప్రారంభ దశలో గుర్తిస్తే చిన్నపాటి వ్యాయామాల ద్వారా నియంత్రణలోకి తీసుకురావచ్చు. ఇంటి దగ్గరే ఫిజియోథెరపీ చేసుకోవచ్చు. సమస్య తీవ్రంగా ఉన్నప్పుడు హైడ్రోడైలటేషన్ పద్ధతిలో ఇంజెక్షన్ సాయంతో ఉపశమనం కలిగించవచ్చు. ఏ పద్ధతులూ పనిచేయనప్పుడు షోల్డర్ ఆర్థోస్కోపీ విధానమే పరిష్కారం.

### షోల్డర్ డిస్‌లొకేషన్

షోల్డర్ డిస్‌లొకేషన్.. దీన్నే వాడుక భాషలో భుజం కీలు జారడం, భుజం జారడం అంటారు. ఈ సమస్య ఉన్న రోగులలో భుజంలోని బంతిని పోలిన ఓ భాగం.. దాని చుట్టూ ఉండే గూడులోంచి పక్కకు జరుగుతుంది. దీంతో భుజాన్ని కదిపినప్పుడు విపరీతమైన నొప్పి కలుగుతుంది. ఈ సమస్య ఎక్కువగా 15-40 ఏండ్ల వారిలో కనిపిస్తుంది. చేతిని పైకెత్తినప్పుడు, ఆటలు ఆడుతున్నప్పుడు, నిద్రలో బరువంతా ఒకేవైపు వేసినప్పుడు కీలు జారే ఆస్కారం ఉంది. దీనివల్ల అసౌకర్యంగానూ, నొప్పిగానూ ఉంటుంది.

నిర్ధారణ పద్ధతి

ఎంఆర్ఐ ద్వారా గుర్తించవచ్చు.

#### లక్షణాలు

భుజంలో తీవ్రమైన నొప్పి.
చెయ్యి పైకెత్తలేక పోవడం.
చేతిని కదపలేకపోవడం.
బరువులు లేపలేకపోవడం.
వ్యాయామం చేయలేకపోవడం.
ఆటలు ఆడలేకపోవడం.

#### చికిత్సా విధానం

సాధారణంగా 'ల్యాబ్రమ్' అనే పొర దెబ్బతినడం వల్ల భుజంలోని కీలు గూడు జారిపోతుంది. ఈ సమస్యకు షోల్డర్ ఆర్థోస్కోపీ పద్ధతి ద్వారా చికిత్స చేస్తారు. ఇక్కడ, సాధారణ సర్జరీలా పొడవైన కోత పెట్టకుండా చిన్నపాటి రంధ్రం చేసి కీలును సరిచేస్తారు. ఇది డే కేర్ సర్జరీ. దవాఖానాకు ఉదయం వెళ్లి సాయంత్రానికి డిశ్చార్జ్ అయిపోవచ్చు. ఈ చికిత్సలో కోత ఉండదు కాబట్టి, నొప్పి కూడా తక్కువే. రోగి త్వరగా కోలుకుంటారు. మూడు నాలుగు రోజుల్లోనే సొంతంగా పనులు చేసుకోవచ్చు. క్రీడాకారులు నెలల వ్యవధిలోనే మైదానంలో అడుగుపెట్టవచ్చు. నిక్షేపంగా వ్యాయామాలూ చేసుకోవచ్చు.

### షోల్డర్ ఆర్థరైటిస్

షోల్డర్ ఆర్థరైటిస్ లేదా భుజం కీళ్ల అరుగుదల కూడా తీవ్ర సమస్యే. మోకీళు అరిగినట్టే, భుజం కీళ్లు కూడా అరుగు తాయనే విషయం చాలామందికి తెలియదు. అరవై నిండినవారిలో ఈ ఇబ్బంది అధికంగా కనిపిస్తుంది. షోల్డర్ ఆర్థరైటిస్‌కు వృద్ధాప్యమే తొలి శత్రువు.

#### లక్షణాలు

క్రమంగా భుజం నొప్పి పెరగడం.
కదలికలు తగ్గిపోవడం.
భుజం కదులుతున్నప్పుడు ఒక రకమైన శబ్దం.
రోజువారీ పనులకు ఇబ్బంది.
నిద్రలో భరించలేని నొప్పి.

#### నిర్ధారణ పద్ధతి

షోల్డర్ అర్థరైటిస్‌ను సాధారణ ఎక్స్‌రేతో నిర్ధారించవచ్చు. ఆ నివేదిక ఆధారంగా భుజంలోని కీళ్ల అరుగుదలను తెలుసుకోవచ్చు.

#### చికిత్సా విధానం

ప్రారంభదశలో కొన్నిరకాల వ్యాయామాల (ఫిజియోథెరపీ)తో పాటు మందుల ద్వారా ఉపశమనం కలిగించవచ్చు. సమస్య తీవ్రమైపోయి.. భుజం కీళ్లు ఎక్కువ అరుగుదలకు గురైనప్పుడు షోల్డర్ రీప్లేస్‌మెంట్ సర్జరీ తప్పదు. ఆ శస్త్ర చికిత్సతో రోగి సాధారణ స్థితికి వచ్చేస్తారు.



### రొటేటర్ కఫ్ టేర్స్ (భుజం కండరాల చీలిక)

షోల్డర్ రొటేటర్ కఫ్ టేర్స్ లేదా భుజం కండరాల చీలికలు అనేవి ప్రమాదాల్లో దెబ్బతగిలినప్పుడు ఏర్పడతాయి. వయసురీత్యా వచ్చే కండరాల బలహీనత వల్ల కూడా ఇలా జరుగుతుంది. ఈ సమస్య ఉన్నప్పుడు చేయి పైకెత్తినప్పుడు నొప్పిగా అనిపిస్తుంది. బరువులు మోయాలంటే విల విల్లాడి పోతారు.

#### నిర్ధారణ పద్ధతి

ఈ సమస్యను ఎక్స్‌రే ద్వారా గుర్తించలేం. ఎంఆర్ఐ స్కాన్ ద్వారానే కచ్చితంగా నిర్ధారించవచ్చు.

#### చికిత్సా విధానం

భుజం కండరాల్లో చీలిక చిన్నగా ఉన్నప్పుడు.. కొన్ని వ్యాయామాలు, ఇంజెక్షన్ల ద్వారా నయం చేయవచ్చు. సమస్య తీవ్రత పెరిగినప్పుడు.. షోల్డర్ ఆర్థోస్కోపీ పద్ధతిలో కండరాల చీలికను కలపడానికి కుట్టు వేయవచ్చు. లోకల్ అనస్థీషియా ద్వారా లోపాన్ని సరిచేయవచ్చు. ఈ చికిత్సా పద్ధతిలో రోగిని అదే రోజు సాయంత్రానికి డిశ్చార్జ్ చేస్తారు. కాబట్టి, భుజాలకు సంబంధించి ఏ సమస్య ఉన్నా.. ధైర్యంగా చికిత్స చేయించుకోవచ్చు. ఎంత త్వరగా వైద్యులను సంప్రదిస్తే అంత మంచిది. సరైన పోషకాహారం, రోగ్యకరమైన జీవనశైలి ద్వారా ఎముకల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. అన్నన్ని బరువులు మోసే భుజాన్ని రక్షించుకోవడం మన బాధ్యత.

#### ఇవీ జాగ్రత్తలు

రోజువారీ వ్యాయామాల్లో భుజాల కదలికలకు సంబంధించిన కసరత్తులకు ప్రాధాన్యం ఇవ్వాలి. మరీ ముఖ్యంగా మధుమేహ రోగులు గుర్తుంచుకోవాల్సిన విషయం ఇది.

క్రీడాకారులు, వ్యాయామం చేసేవారు ప్రారంభంలో భుజాలకు సంబంధించిన వామప్ ఎక్సర్‌సైజులు చేయాలి.

వారాలతరబడి భుజం నొప్పి వెంటాడు తున్నప్పుడు నిర్లక్ష్యం చేయకుండా ఆర్థోపెడిక్ సర్జన్‌ను సంప్రదించడం ఉత్తమం.

ప్రత్యేకించి క్రీడాకారులు.. మైదానంలో ఏవైనా ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే వైద్యులను సంప్రదించాలి.

ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆధునిక చికిత్సా పద్ధతుల్లో భుజం నొప్పులకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. చికిత్స కారణంగా భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురవుతాయనే భయం వద్దు.

శస్త్ర చికిత్స భయంతో నాటు మందులు, అశాస్త్రీయ విధానాలు అనుసరిస్తే.. మొదటికే మోసం వస్తుంది.

## ముప్పై దాటితే..



మహిళ జీవితంలో ముప్పై ఓ మైలురాయి. ఆ అంకెను దాటితే నవ యవ్వనం నుంచి ప్రౌఢత్వం వైపు తొలి అడుగు పడినట్టే. ఇదే అదునుగా భావించి శరీర వ్యవస్థ తిరుగుబాటు చేస్తుంది. చర్మం తొలి ఫిరంగి పేలుస్తుంది. తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే.. వృద్ధాప్య ఛాయలూ మొదలవుతాయి.ఇప్పటి వరకూ రకరకాల స్నానపు సబ్బులు వాడే ఉంటారు. ఇక నుంచి అవన్నీ బంద్. వాటిలోని రసాయనాలు మీ చర్మంలోని మృదుత్వాన్ని లాగేసుకుంటాయి. ఫేస్‌వాష్‌తో ఆ స్థానాన్ని భర్తీ చేయండి. సంప్రదాయ లేపనాలూ మంచే చేస్తాయి.మునుపటి నిగారింపు తగ్గిపోతూ వస్తుంది. ఆందోళన పడాల్సిన విషయమే ఇది. అలా అని, భయపడాల్సిన అవసరం లేదు. శరీరాన్ని మరింత తేమగా ఉంచడం ద్వారా.. పాత మెరుపును నిలబెట్టుకోవచ్చు. పండ్ల రసాలు, నిమ్మరసం, కొబ్బరినీళ్లు, మజ్జిగ.. తరచూ తీసుకోండి.మొక్కుబడిగా తినడం కాదు. పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు ఆహారంలో భాగం చేసుకోండి. ప్రొటీన్స్‌కు ప్రాధాన్యం ఇవ్వండి. చక్కెర మోతాదుకు కోత తప్పదు. దురలవాట్లు ఉంటే వెంటనే వదిలించుకోండి.ఆఫీస్ డెడ్‌లైన్‌లు, కుటుంబ బాధ్యతలు, వెబ్‌సిరీస్‌లు.. కారణం ఏదైతేనేం నిద్ర వేళ బాగా తగ్గిపోతున్నది. మనం నిద్రలో ఉన్నప్పుడే చర్మం తనకు తాను మరమ్మతులు చేసుకుంటుంది. కాబట్టి, నిద్రకు తగినంత సమయం కేటాయించండి. బయటికి వెళ్తున్నప్పుడు సన్‌స్క్రీన్ లోషన్ రాసుకోండి. ఇవి అతినీల లోహిత కిరణాల నుంచి చర్మాన్ని కాపాడతాయి. పార్టీ నుంచో, ఫంక్షన్ నుంచో రావడం ఎంత ఆలస్యమైనా సరే.. మేకప్‌తో పడుకోకండి. దాంతోపాటే, మనసు మీద భారం పెంచుకోవద్దు.

## ఆహారంలో మార్పులు చేసుకోండి..

## మధుమేహానికి దూరంగా ఉండండి..



మన బంధుమిత్రుల్లో చాలామంది.. ప్రీడయాబెటిస్, డయాబెటిస్‌తో బాధపడటం గమనిస్తూ ఉంటాం. అనారోగ్యకరమైన ఆహారం, జీవన శైలిలో నాణ్యత లోపించడం వల్ల తలెత్తే వ్యాధి ఇది. రక్తంలో చక్కెరను నియంత్రించడమే లక్ష్యంగా.. ఆహారంలో మార్పులు చేసుకుంటే మధుమేహం పెద్దగా బాధించదు.

#### సమతుల ఆహార

డయాబెటిస్ లక్షణాలు కనిపించగానే చాలామంది కార్బొహైడ్రేట్లు తగ్గించుకోవడం మీద దృష్టిపెడతారు. అంతేకానీ, స్థూల పోషకాల గురించి ఏమాత్రం ఆలోచించరు. కార్బొహైడ్రేట్లు తగ్గించుకున్నా, దానికి తగినట్టు ఆహారంలో ప్రొటీన్లు, కొవ్వులు ఉండేలా చూసుకోవాలి. ఇన్సులిన్, థైరాక్సిన్ లాంటి హార్మోన్ల ఉత్పత్తికి కొవ్వులు చాలా అవసరం. కాబట్టి సరైన కొవ్వు పదార్థాలు తీసుకుంటేనే.. అవి చక్కెర స్థాయులను నియంత్రణలో ఉంచుతాయి. అదే సమయంలో రిఫైన్డ్ నూనెలు, జంక్‌ఫుడ్, ప్రాసెస్ చేసిన చిరుతిళ్ల లాంటి చెడు కొవ్వులను దూరం పెట్టాలి. వాటికి బదులుగా గింజలు, మొలకలు, గానుగ నూనెలు లాంటి మంచి కొవ్వులను భోజనంలో భాగం చేసుకోవాలి.

#### అతిగా ఆరగించవద్దు

అవసరమైన దానికంటే ఎక్కువ తినడం వల్ల శరీరం.. ప్రత్యేకించి క్లోమగ్రంథి ఎక్కువగా అలసిపోతుంది. ఫలితంగా ఎక్కువ మొత్తంలో ఇన్సులిన్‌ను విడుదల చేస్తుంది. ఇది ఇన్సులిన్ సంబంధ సమస్యల కు అంటుకడుతుంది. రక్తంలోని చక్కెర స్థాయులు అదుపులో ఉండాలంటే.. ఆహార పరిమాణం మీద నియంత్రణ తప్పదు.

#### బాగా నమిలి మింగాలి

తిండి పరిమాణాన్ని అదుపులో ఉంచుకోవాలంటే ఆహారాన్ని నెమ్మదిగా నమిలి మింగాలి. దీనివల్ల చక్కెర స్థాయులు తొందరగా పెరగవు. అరగని ఆహారాన్ని పొట్టలోకి నెట్టేస్తే.. దానిని పక్వం చేయడానికి జీర్ణాశయం మరిన్ని ఎంజైములు, ఆమ్లాలు, ఇన్సులిన్ లాంటివాటిని విడుదల చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది.

#### వ్యాయామం


చురుకుదనం లోపించిన జీవనశైలి చిన్న వయసులోనే డయాబెటిస్‌కు దారితీస్తుంది. అదే వ్యాయామం చేస్తే శరీరంలో రక్త సరఫరా మెరుగుపడుతుంది. మన శరీరంలోని కోట్లాది కణాలకు ఆక్సిజన్, పోషకాలు సరిగ్గా అందేలా చేస్తుంది.

ఉదయం నడక మొదలుకుని రోజూ కనీసం అరగంట వ్యాయామానికి కేటాయించాలి. ధనురాసనం, భుజంగాసనం లాంటి యోగ భంగిమలు డయాబెటిస్ నివారణలో ఉపయోగకరంగా ఉంటాయి.

#### బాదంతో కలిపి..

పండ్లు అదే పనిగా తింటే రక్తంలో చక్కెర స్థాయులు పెరుగుతాయి. రోజూ ఒక గిన్నె బొప్పాయిపండు ముక్కలు కానీ, ఓ మోస్తరు యాపిల్ కానీ తీసుకోవాలి. వాటిని బాదం లాంటివాటితో కలిపి తింటే శరీరంలో ఫ్రక్టోజ్ విడుదలనూ నియంత్రిస్తాయి. అదే ఎక్కువ పండ్లు ఒకేసారి తీసుకుంటే శరీరం ఫ్రక్టోజ్‌ను శోషింపజేసుకోవడం ఇబ్బంది అవుతుంది. ఇది పొట్టకు సమస్యగా మారుతుంది. అంతిమంగా మధుమేహానికి దారితీస్తుంది.

## చేపతో అద్భుత ఆరోగ్య ప్రయోజనాలివే..!



చేప తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. మాంసాహారులు చేపను తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలని ప్రముఖ ఆయుర్వేద నిపుణులు డాక్టర్ అబ్రర్ ముల్తానీ పేర్కొన్నారు. చేప శరీరానికి అవసరమైన శక్తిని ఇవ్వడంతో పాటు హైక్వాలిటీ ప్రొటీన్‌ను అందిస్తుంది. సాల్మన్, ట్యూనా సార్డినెస్, ట్రౌట్ వంటి చేపలు ఆరోగ్యానికి మేలు చేస్తాయని చెబుతున్నారు. చేపల్లో ఉండే ఒమెగా-3 ఫ్యాటీ ఆమ్లాలు శరీర ఎదుగుదల, ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుస్తాయి. నిత్యం చేపలను ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా శరీరానికి తక్షణ శక్తి సమకూరడంతో పాటు మెరుగైన ఆరోగ్యం సొంతమవుతుంది. మానవ మెదడు, కండ్ల ఆరోగ్యానికీ చేపను తీసుకోవడం మేలు చేస్తుంది. శారీరక శక్తిని ఇవ్వడంతో పాటు మానసిక ఆరోగ్యానికీ చేప చేవనిస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఫిష్‌ను రెగ్యులర్‌గా తీసుకోవడం ద్వారా సమకూరే ఆరోగ్య ప్రయోజనాలు ఇవే..

చేపలో ఒమెగా 3 ఆమ్లాలు
మానసిక ఆరోగ్యం మెరుగుదల
హై క్వాలిటీ ప్రొటీన్
విటమిన్ డీ
కంటి చూపు మెరుగుదల
హృద్రోగాలకు చెక్
ఒత్తైన జుట్టు

PRAJA PRASHNA
ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267
తెలుగు దినపత్రిక

బుధవారం 15 అక్టోబర్2025

## మాగంటి సునీతకు బీ ఫామ్

### -రూ.40 లక్షల

### చెక్కును అందజేసిన కేసీఆర్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాగంటి సునీతకు బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బీ ఫామ్ అందజేశారు. ఎన్నికల వ్యయం కోసం పార్టీ తరపున రూ. 40 లక్షల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మాగంటి సునీతతో పాటు ఆమె కుమార్తె, కుమారుడు, మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్, అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ తదితరులు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి మాగంటి సునీత, కాంగ్రెస్ పార్టీ నుంచి నవీన్ యాదవ్ పోటీ చేస్తున్నారు. బీజేపీ తమ పార్టీ తమ అభ్యర్థిని ఇంకా ప్రకటించాల్సి ఉంది. జూబ్లీహిల్స్‌లో నవంబర్ 11న పోలింగ్ జరగనుండగా, నవంబర్ 14న ఓట్ల లెక్కింపు ఉంటుంది. ప్రస్తుత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణంతో జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యమైంది.

## స్నేహమంటే ఇదేరా అంటున్న

## ముకుందాపురం హైస్కూల్

### 2001-2002 పదవ తరగతి చిన్ననాటి స్నేహితులు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మా క్లాస్ మెంట్ పదవ తరగతి స్నేహితుడు మాడే రాము ( రామారావు) నిజం పేట, ప్రస్తుతం మణుగూరులో ఉద్యోగం చేస్తూ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని ఒమేగా హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న పదవ తరగతి స్నేహితులు అందరూ కలిసి తమ వంతు సహాయంగా 50 వేల రూపాయలను హాస్పిటల్లో ఉన్న రాము దంపతులకు ఇచ్చారు, మ పదవ తరగతి స్నేహితుల అందరి తరపున హైదరాబాదులో ఉంటున్న ఆర్ వి చారి తోకల రమేష్ వ్యాపారవేత్త ఐన ప్రదీప్ సహాయంతో హాస్పిటల్ లో ఉన్న వారికి అందజేశారు.

## రాజన్న ఆలయ అభివృద్ధిని అడ్డుకోవడంపై

## యూత్ కాంగ్రెస్ హెచ్చరిక

**-గత హామీలు నెరవేర్చలేక ఇప్పుడు అభివృద్ధి ని అడ్డుకుంటారా? - న్యాత నవీన్ ప్రశ్న**

**- రాజన్నాలయం ముందు రేవంత్ రెడ్డి, ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు పాలాభిషేకం**




వేములవాడ (ప్రశ్నన్యూస్)వేములవాడ రాజన్న ఆలయం పునర్నిర్మాణానికి సుమారు 150 కోట్ల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులను బిజెపి నేతలు అడ్డుకోవడంపై యూత్ కాంగ్రెస్ కఠిన విమర్శలు చేశాయి.వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాత నవీన్ ఈ సందర్భంగా బిజెపి నేతల వైఖరిని తీవ్రంగా ఖండించారు.మంగళవారం, రాజన్న ఆలయం ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, స్థానిక ఎమ్మెల్యే,విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో న్యాత నవీన్ మాట్లాడుతూ, "గత ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను సక్రమంగా నెరవేర్చలేకపోయినప్పటికీ, ఇప్పుడు అభివృద్ధి జరగడం అడ్డుకుంటున్న పరిస్థితి సిగ్గుచేటు.వేములవాడ నియోజకవర్గ అభివృద్ధిని అడ్డుకుంటే యూత్ కాంగ్రెస్ పార్టీ అడ్డుగోడగా నిలుస్తుంది" అని పేర్కొన్నారు.బిజెపి నేతలకు హెచ్చరికగా "అభివృద్ధికి సలహాలు ఇవ్వవచ్చు, కాని కుట్రలు, కుతంత్రాలతో అడ్డుకోవడం మానుకోవాలి. అవసరమైతే ఇళ్ళను ముట్టడిస్తాం".అని న్యాత నవీన్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వేములవాడ అధ్యక్షుడు చిట్ల శ్రీనివాస్, జిల్లా జనరల్ సెక్రటరీలు నాగం మురళి, లావుడ్య శేఖర్, నియోజకవర్గ మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్, నియోజకవర్గ జనరల్ సెక్రటరీ ఎన్నారం సాగర్, రూలర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రోమల ప్రవీణ్, అర్బన్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బొమ్మ తిరుపతి, కో-కోఆర్డినేటర్లు ప్రసాద్, సామల రజనీకాంత్, పట్టణ మైనార్టీ జనరల్ సెక్రటరీ షాహిద్ పాషా, నక్క సాయి, షేక్ ఇర్ఫాన్, అక్కి సునీల్, కాసర్ల అరుణ్, సందెల శశికుమార్, మ్యాదరి జాన్సన్, నేదురి రాకేష్, శివ, దీపక్, నవీన్ తదితర యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వేములవాడ రాజన్న ఆలయ

# అభివృద్ధి ప్రణాళికలోనే గందరగోళం

### - వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధిపై ఎదురవుతున్న ప్రశ్నలు



వేములవాడ (ప్రశ్న న్యూస్)తెలంగాణలో దేవాలయాల పునర్నిర్మాణం అంటే కేవలం భవన నిర్మాణం కాదు,అది సామాజిక,భక్తి మనోభావాల సమ్మేళనం. గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ యాదగిరిగుట్టను యాదాద్రిగా అభివృద్ధి చేసిన విధానం ఈ విషయంలో ఒక నమూనాగా నిలిచింది. పెద్ద మొత్తంలో నిధులు, ప్రత్యేక అథారిటీ ఏర్పాటు, పద్ధతీబద్ధమైన ప్రణాళికల ద్వారా గుట్ట పునర్నిర్మాణం పూర్తయింది. అయితే, ఇప్పుడు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి పనులను పూనుకున్నా, ప్రణాళికలో గందరగోళం ఏర్పడిందన్న ప్రచారం జరుగుతుంది.

**యాదగిరిగుట్ట మోడల్ లోపాలు వద్దు..**

కేసీఆర్ దాదాపు రూ.1,600 కోట్లతో యాదగిరిగుట్టను ఆధునికంగా తీర్చిదిద్దారు. గుట్ట కింద పుష్కరిణి, కళ్యాణమండపాలు, విగ్రహాల స్థలాలు నిర్మించబడ్డాయి. బాలాలయం నిర్మించడం, విగ్రహాలను సరైన స్థానాల్లో ఉంచి పూజలు ఆగకుండా చేయడం శాస్త్రోక్తమైన చర్య. అయితే రాజకీయ రంగు కోసం కొన్ని కార్యక్రమాలు, చిత్రాలు, ప్రారంభోత్సవ వేడుకలు కూడా ఏర్పాటు చేశారు. ప్రజల మనోభావాలకు అనుకూలంగా కాకుండా కేసీఆర్ కు నచ్చినట్లు కట్టించారన్న ఆరోపణలు ఉన్నాయి. పుష్కరిణి గుట్టపైన కాకుండా కింద పెట్టడంతో భక్తులకు తీవ్ర ఇక్కట్లు ఏర్పడుతున్నాయి కెసిఆర్ కు ముందుచూపు లేక గుట్ట నేచురల్ టీనీ దెబ్బతీశారని తీవ్ర విమర్శలు వెల్లివేత్తాయి. పేదల దేవుడిని ధనికుల స్థలంగా మార్చాడని భక్తులు ఆగ్రహంగా వచ్చినప్పటికీ, సంకల్పం బలంగా ఉండటంతో పనులు సాఫీగా సాగాయి.

**వేములవాడ క్షేత్రంపై ప్రణాళిక లోపాలు..**

వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రూ.200 కోట్లను కేటాయించింది. ఇది భక్తుల, స్థానిక ప్రజలకి ఆశాజనక విషయం. అయితే అమలులో గందరగోళం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

బాలాలయం నిర్మించకముందే భీమేశ్వరాలయంలోకి మూర్తులను తరలించడం, శృంగేరి పీఠ సలహా పేరుతో జరుగుతోంది.కోడె మొక్కులు ఎక్కడ చెల్లించాలో, భక్తులు ఎలా పాల్గొనాలో గందరగోళంగా ఉన్నారు.ఈఓ ఒక మాట చెబుతున్నారు, కమిషనర్ మరోటి, లోకల్ నాయకులు మూడో విధంగా సూచనలు ఇస్తున్నారు. ఏకగ్రీవ స్పష్టత లేకుండా పనులు నడుస్తున్నాయి.ఇప్పుడు ఆలయ గర్భాలయంలో పూజలు ఆగకుండా,ఎల్ ఈ డి స్క్రీన్‌ల ద్వారా దర్శనం కల్పిస్తున్నట్టు వెల్లడించడం, భక్తులలో అసంతృప్తిని కలిగిస్తోంది.

**భక్తులు, వ్యాపారుల పరిస్థితి..**

వేములవాడకు రోడ్ల విస్తరణ, అభివృద్ధి పేరుతో వందకు పైగా భవనాలు కూల్చేయబడ్డాయి. దాదాపు నెలన్నర సమయం గడిచినా టెండర్లు వేసే ప్రక్రియ పూర్తి కాలేదు, పనులు మొదలైనవి కావు. శిథిలాల మధ్య వ్యాపారులు తలపట్టుకుని కూర్చున్నారు. ఇది ప్రణాళికలో లోపాన్ని, సమన్వయ సమస్యలను ప్రతిబింబిస్తోంది.

**మంత్రి బాధ్యతలు – ఫోకస్**

ఆలయ అభివృద్ధి ప్రధాన బాధ్యత సదరు శాఖ మంత్రి కొండా సురేఖపై ఉంది. కానీ ఆమె దృష్టి వరంగల్, మేడారం సమ్మక్క, సారలమ్మ భద్రకాళి ఆలయాలపై ఎక్కువగా ఉందని వేములవాడ పై నిర్లక్ష్యంగా ఉందన్న విమర్శలు ఉన్నాయి. దీనివల్ల సీఎం రేవంత్‌రెడ్డి కూడా ఆమెను గమనించినట్లు సమాచారం

**భక్తులు, స్థానికులు, విశ్లేషకులు సూచిస్తున్నవివే..**

యాదగిరిగుట్ట మాదిరిగానే స్పష్టత, శాస్త్రోక్త ప్రణాళికలు పాటించి వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి చేపట్టాలి. భక్తుల సౌకర్యాలు, దేవాలయ పూజా పరంపరలకి ప్రాముఖ్యత ఇవ్వాలి.అమలులో సమన్వయం, టెండర్ ప్రక్రియ, నిర్మాణ నాణ్యతపై గమనిక అవసరం.విస్తృత ప్రణాళిక, సమగ్ర అమలు ఉంటే, వేములవాడ రాజన్న ఆలయం రాష్ట్రానికి, భక్తులకు మంచి నమూనాగా నిలుస్తుంది. లేకపోతే సీఎం రేవంత్ కి మరిన్ని విమర్శలు, ఇబ్బందులు తప్పవు.

# బిక్షాటన చేస్తున్న వారిపై సర్వేకె పరిమితమా.?

**- బిక్షాటన చేస్తున్న అనాధలపై సర్వే ఎందుకు**

**- బిక్షాటన చేస్తున్న వారికి ఎలాంటి సదుపాయాలు కల్పించనుంది రాష్ట్ర ప్రభుత్వం**

**-గతంలో సర్వేలు చేసి గాలికి వదిలేసిన వైనం**

**-రాత్రిపూట నిద్రించడానికి కూడా నైటీ షెల్టర్ ఏర్పాటు చేయలేని రాష్ట్ర ప్రభుత్వం**

**-బిక్షాటన చేసే వాళ్ళని ఆదుకోవాలని ఎన్ని విన్నపాలు ఇచ్చిన వృధానే**





నాగారం(ప్రశ్న న్యూస్) ఎవరు లేక అనాధగా ఉండి బతుకుతెరువు కోసం బిక్షాటన చేస్తున్న వారి పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి కనీస కనికరం లేదు. గత ప్రభుత్వాలు అభివృద్ధి పేరుతో కోట్లు ఖర్చు చేశాయి కానీ అనాధలకు భిక్షాటన చేసేవాళ్లను ఆదుకోవడంలో పూర్తిగా విఫలం చెందాయి. వాళ్ల పట్ల జాలీదయా ప్రేమ లేని ఈ ప్రభుత్వం ఏ రోజు వాళ్ళ ఆకలి, ఆరోగ్యంపై దృష్టి పెట్టిన దాఖలాలు లేవు అసలు వాళ్ళు బతికున్నారన్న సంగతి కూడా ఒక్క ప్రజాప్రతినిధికి ఒక్క నాయకునికి తెలియదు. కేవలం వాళ్ళ ఆస్తులు పెంచుకోవడం తప్ప బిక్షాటన చేసే అనాధలపై ఒక్క నాయకుడికి సేవ చేయాలన్న చిత్తశుద్ధి లేదు అనడంలో సందేహం అవసరం లేదని మేధావులు గతంలో ఆరోపించారు. నాగారం మున్సిపల్ పరిధిలోని శివాలయం, సాయిబాబా టెంపుల్, పోచమ్మ టెంపుల్ ఇతర దేవాలయాల వద్ద రోడ్లపై భిక్షాటన చేస్తున్న అనాథలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మెప్మా ఆర్పి లతో సర్వే నిర్వహిస్తున్నారని సర్వే చేస్తున్న ఆర్పీలు తెలిపారు. తెలంగాణ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో రోడ్లపై భిక్షాటన చేస్తున్న అనాధలపై సమగ్ర సర్వే నిర్వహిస్తున్నారని సర్వే చేస్తున్న ఆర్పీలు తెలిపారు. ఈ సర్వేలో బిక్షాటన చేస్తున్న అనాధల పూర్తి వివరాలు ఈ సర్వే రిపోర్ట్ లో పొందుపరిచారని భిక్షాటన చేస్తే అనాధలు ప్రతిరోజూ వాళ్ల నిత్యజీవితంలో జరిగే సంఘటనలు ఆకలి దప్పికలు ఇతర బాధల గురించి అన్ని ఈ సమగ్ర సర్వేలో పొందుపరచడం జరిగిందని మున్సిపల్ శాఖ ఆదేశాల మేరకు నాగారం మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి ఆదేశాలతో నాగారం మున్సిపల్ పరిధిలోని దేవాలయాల వద్ద రోడ్లపై ఉన్న అనాధలను గురించి సర్వే చేస్తున్నామని ఆర్పీలు తెలిపారు. ప్రజా ప్రశ్న మీడియా ప్రతినిధి కృష్ణ శివాలయం వద్ద బిక్షాటన చేస్తున్న అనాధలను సర్వే గురించి అడగగా గతంలో ఏ ప్రభుత్వం ఎలాంటి సర్వే చేయలేదని సర్వే చేసి ఊరుకుంటారా లేక మాకు ఏమైనా సదుపాయాలు ఏర్పాటు చేస్తారా అని మీడియా ప్రతినిధి ముందు ఆర్పీలను అడగగా సర్వే చేసి ప్రభుత్వం దృష్టికి పంపుతామని అనంతరం ప్రభుత్వం దానిపై చర్యలు తీసుకుంటారని ఆర్పీలు తెలిపారు. బిక్షాటన చేస్తున్న అనాధలు మీడియాతో మాట్లాడుతూ మాకు రాష్ట్ర ప్రభుత్వం తగిన న్యాయం చేయాలని దిక్కులేని వారికి దేవుడే దిక్కు అన్నట్లు ఉన్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చి భిక్షాటన చేస్తున్న వారిపై సర్వే చేయడం శుభ సూచికమని సర్వేతో ఆపకుండా మాకు తగిన సహాయం రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని పూర్తిగా నమ్ముతున్నామని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ స్థలంలను కాపాడండి తహసిల్దార్ కి వినతిపత్రం

**-జంట కార్పొరేషన్ లో ప్రభుత్వ స్థలాలను కాపాడండి**

**-భూకబ్జాదారులపై శాఖ పరమైన చర్యలు తీసుకోండి**

**-సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రచ్చ కిషన్**







మేడిపల్లి(ప్రశ్న న్యూస్) ప్రభుత్వ స్థలాలను కాపాడడంలో రెవెన్యూ అధికారులు పూర్తిగా విఫలం చెందుతున్నారు. ఆర్ఐ, డిప్యూటీ తాసిల్దార్, తాసిల్దార్లు పూర్తిగా లంచాలకు మరిగే ప్రభుత్వ స్థలాలను కనుమరుగు చేస్తున్నారు. ధనార్జనే లక్ష్యంగా ప్రభుత్వ స్థలాలను అక్రమార్కులకు అంటగడుతూ కోట్లు గడిస్తున్నారు. ప్రజలు ఫిర్యాదులు చేసిన పత్రికలో కథనాలు వచ్చిన కలెక్టర్లు స్పందించకుండా చర్యలు తీసుకోకుండా ఎమ్మార్వోలను రక్షించడంతో దాదాపు తెలంగాణలో చాలా ప్రభుత్వ స్థలాలు కబ్జాలలో మునిగిపోయాయి. కలెక్టర్ల నిర్లక్ష్యమా.? లేక బాధ్యతారాహిత్యమా.? తెలియని పరిస్థితి నెలకొలడంతో ఇక ఇదే సందు అనుకొని ఎమ్మార్వోలు భారీగా కబ్జాలకు ప్రోత్సహిస్తు సహకరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. మేడిపల్లి మండలం పరిధిలో జంట కార్పొరేషన్ లో ప్రభుత్వ స్థలములను కబ్జాల నుంచి రక్షించాలని మేడిపల్లి మండల సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రచ్చ కిషన్ మేడిపల్లి మండలం తహసిల్దార్ కి వినతిపత్రం ఇవ్వడం ఇచ్చారు. రచ్చ కిషన్ మాట్లాడుతూ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అంబేద్కర్ నగర్ ఫేస్ 3, బిస్కెట్ గోదాం దగ్గర , డబల్ బెడ్ రూమ్ దగ్గర హెచ్ పి పెట్రోల్ బంక్ వెనకాల ప్రభుత్వ స్థలంలో భూ కబ్జాదారులు అక్రమ నిర్మాణాలు చేస్తుంటే తాసిల్దార్ చర్యలు తీసుకోకుండా మౌనం వహించడం వెనక లంచాలే కారణమని ఆరోపించారు. ఆర్డీవో కలెక్టర్ స్పందించి వీటి పై వెంటనే శాఖ చర్యలు తీసుకొని వెంటనే తొలగించాలని, భూకబ్జాదారులపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని లేనిచో ఎమ్మార్వో నిర్లక్ష్యం ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers".H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588